జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :215 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 17 ఏప్రిల్ 2025









## భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

ఈదురుగాలులతో వానలు పడే అవకాశం



## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసాన్ని గుర్తించిన ధర్మాసనం మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి

# రాజధానిలో 5 భారీ టవర్లు.. ఎన్ని రూ. వేలకోట్లంటే?

**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగుపడింది. రాజధానిలో ఐదు భారీ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లు ఆహ్వానిస్తోంది. సచివాలయ టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయ టవర్ల నిర్మాణం కోసం సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. సచివాలయ నిర్మాణంలో నాలుగు టవర్లు, హెచ్‌వోడీ ఆఫీస్ టవర్ నిర్మాణం కోసం ఈ టెండర్లు పిలిచారు. మొత్తం ఐదు టవర్ల నిర్మాణానికి 4,668 కోట్లు ఖర్చు చేయనున్నారు. మరోవైపు మే రెండో తేదీన ప్రధాని మోదీ అమరావతి పర్యటనకు రానున్న సంగతి తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామంటున్న టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగుల వేస్తోంది. ఇప్పటికే అమరావతిలో నిర్మాణ పనులు మొదలయ్యాయి. మే 2వ తేదీన అధికారికంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి రీలాంఛింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. మరోవైపు అమరావతి నిర్మాణంలో మరో కీలక అడుగు పడింది. అమరావతి నిర్మాణంలో కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానిస్తోంది. సచివాలయంలో 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ చొప్పున రూ. 4,668 కోట్లతో అమరావతిలో ఐదు టవర్లు నిర్మించనున్నారు. ఈ టవర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో 1, 2 టవర్ల నిర్మాణం కోసం రూ.1,897 కోట్లు, 3, 4 టవర్ల నిర్మాణం కోసం రూ.1,664 కోట్లతో సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానించింది. అలాగే హెచ్‌వోడీ కార్యాలయం టవర్ నిర్మాణం కోసం రూ. 1,126 కోట్లతో మరో టెండరును పిలిచింది. మొత్తం 5 టవర్లకు రూ. 4,668 కోట్లు అంచనా వ్యయంగా నిర్ణయించారు. మే ఒకటో తేదీన ఈ టెక్నికల్ బిడ్లను సీఆర్‌డీఏ అధికారులు తెరవనున్నారు. హెచ్‌వోడీలకు సంబంధించిన టవర్‌లో మొత్తం 45 అంతస్థులు ఉండనున్నాయి. సచివాలయంలోని మిగతా నాలుగు టవర్లను 40 ఫ్లోర్లతో నిర్మించనున్నారు. ఈ టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్టక్చర్‌తో నిర్మించనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణం అత్యంత కీలకం కానుంది. మరోవైపు ఈ టవర్ల నిర్మాణాన్ని రెండున్నర నుంచి మూడేళ్లలో పూర్తి చేయాలని సీఆర్‌డీఏ స్పష్టం చేసింది.

మరోవైపు అమరావతి నిర్మాణం కోసం రుణం ఇచ్చేందుకు ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, హడ్కో ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ కూడా రుణం ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాగే ఈ రుణాల నుంచి కేంద్రం ఇటీవల 4200 కోట్ల వరకూ విడుదల చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు మే నెల రెండో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు రానున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సచివాలయం వెనుకవైపున మోదీ సభ కోసం విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని సభలో అమరావతి త్రీడీ నమూనాను ప్రదర్శించేందుకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు




# వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ

**స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ**

**విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం**



న్యూఢిల్లీ: వక్ఫ్ సవరణ చట్టం–2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు– చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది.

వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, అర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ఝు, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికె అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి.

# వైఎస్ జగన్ పాపిరెడ్డిపల్లి పర్యటన పరిణామాలు.. కోపైలట్‌ను ప్రశ్నించిన పోలీసులు



ధర్మవరం: మాజీ సీఎం జగన్ ఈ నెల 8న రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద జరిగిన పరిణామాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగు తోంది. ఆ రోజు చోటుచేసుకున్న పరిణామాలపై వివరణ ఇచ్చేందుకు పైలట్, కోపైలట్ విచారణకు రావాల్సిందిగా పోలీసులు నోటీసులు ఇచ్చారు. దీనిలో భాగంగా కోపైలట్ శ్రేయస్ జైన్ బుధవారం విచారణకు హాజరయ్యారు. శ్రీసత్యసాయి జిల్లా సీకేపల్లిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) కార్యాలయంలో ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్, సీకేపల్లి సీఐ శ్రీధర్ కలిసి సుమారు నాలుగు గంటలపాటు శ్రేయస్ జైన్‌ను ప్రశ్నించారు. విచారణ పూర్తయ్యాక కోపైలట్ బెంగళూరు తిరిగి వెళ్లిపోయారు. తాము అడిగిన అన్ని ప్రశ్నలకు కోపైలట్ సమాధానం ఇచ్చారని సీఐ శ్రీధర్ తెలిపారు. సెలవులో ఉన్నందున పైలట్ అనిల్ కుమార్ విచారణకు హాజరుకాలేదని.. ఆయనకు మరోసారి నోటీసులు ఇవ్వనున్నట్లు సీఐ వెల్లడించారు. శ్రీసత్యసాయి జిల్లా పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన వైకాపా కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిం చేందుకు జగన్ ఇటీవల గ్రామానికి వచ్చారు. వైకాపా ఆధ్వర్యంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. అక్కడ దిగిన వెంటనే వైకాపా శ్రేణులు బారికేడ్లను తోసుకొని జగన్‌ను చుట్టుముట్టాయి. ఈ సందర్భంగా హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతిందని, ప్రభుత్వం, పోలీసుల భద్రతా వైఫల్యంతోనే జరిగిందని వైకాపా నాయకులు ఆరోపించారు. తమ అధినేత హెలికాప్టర్‌లో వెళ్లే పరిస్థితి లేక రోడ్డుమార్గాన వెళ్లారని చెప్పారు. దీంతో హెలిప్యాడ్ వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై నిగ్గు తేల్చేందుకు పోలీసులు పైలట్, కోపైలట్, కర్ణాటక రాష్ట్రం జక్కూరులోని నిర్వహణ సంస్థకు నోటీసులు అందజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ: భారత స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. బుధవారం ఉదయం గ్యాప్ డౌన్ తో స్టార్ట్ అయిన మార్కెట్లు–.. నిమిషాల వ్యవధిలోనే కోలుకొని బుల్ ర్యాలీ తీశాయి. మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 309.40 పాయింట్లు (0.40 శాతం) లాభంతో.. 77,044.29 వద్ద, నిఫ్టీ 108.65 పాయిం(0.47శాతం) లాభంతో.. 23,437.20 పాయింట్ల వద్ద నిలిచాయి. నిఫ్టీ రెండు వారాల గరిష్ట స్థాయిని తాకడం మరో విశేషం. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 738.25 పాయింట్లు–(1.41 శాతం) పెరిగి 53,117.75 వద్ద, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 371 పాయింట్లు– పెరిగి 52,345 వద్ద స్థిరపడటంతో మార్కెట్ సెంటిమెంట్ ఉత్సాహంగా ఉంది. ఈక్విటీ– బెంచ్‌మార్క్‌లు ఇవాళ్టి సెషన్‌ను రోజు గరిష్ట స్థాయిలో ముగించడం మరో ఆసక్తికర అంశం. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగం షేర్లలో బలమైన కొనుగోళ్ల కారణంగా వరుసగా మూడవ రోజు లాభాలను నమోదు చేశాయి. దలాల్ స్ట్రీట్‌లో బ్యాంకులు ముందంజలో ఉన్నాయి. యాక్సిస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నిఫ్టీ లాభాల్లో కీలక పాత్ర పోషించాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ 4–5శాతం ర్యాలీ తీసి మిడ్‌క్యాప్ సూచీలను ముందుకు తీసుకెళ్లాయి. నిన్న భారత స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో పెరిగిన సంగతి తెలిసిందే. అదే ఊపును మార్కెట్లు– ఇవాళ వరుసగా మూడో రోజు కొనసాగించడం విశేషం. నిన్న మంగళవారం సెన్సెక్స్ 1,671.65 పాయింట్లు– లేదా 2.22 శాతం లాభంతో.. నిఫ్టీ 513.45 పాయింట్లు– లేదా 2.25 శాతం లాభంతో ముగిసిన సంగతి తెలిసిందే.

## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

### ఈదురుగాలులతో వానలు పడే అవకాశం

**హైదరాబాద్:** తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు– ఉరుములు, మెరుపులతో
కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల ఆవర్తనం.. బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోయింది. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలును తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు–. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ– తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ–కి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లు–గా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు




హైదరాబాద్: ధరణి స్థానంలో తీసుకుని వచ్చిన తెలంగాణ భూ భారతి కార్యక్రమం గురువారం నుంచి నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూభారతి పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే.. వికారాబాద్ జిల్లా పుదూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం , రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.

# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

### దేశీయంగా సన్నద్ధతను సంతరించాలి

### మేధావులు,రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి

**న్యూఢిల్లీ:** ట్రంప్ అమెరికా అధ్యక్షుడుయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోదీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు.
విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు
ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జివిస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు



పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప
అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని,
సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. నల్లధనాన్ని తవ్వితీయ దమనే ప్రకటిత లక్ష్యాన్ని
సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్ధీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జివిస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు. ఈ క్రమంలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో విస్తృత చర్చ జరగాల్సి ఉంది.

# వరుసగా రెండోరోజూ ఈడి విచారణకు వాద్రా

### భర్త వెంట వచ్చిన ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ: హరియాణా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా రాబర్ట్ వాద్రా వరుసగా రెండోరోజు ఇడి ముందు హాజరయ్యారు. ఇది కక్షపూరిత కేసని అన్నారు. ఎప్పుడో పాత కేసులో మళ్లీ ఇప్పుడు విచారణ ఏమిటని ప్రశ్నించారు. రాబర్ట్ వాద్రా బుధవారం మరోసారి ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు.
ఈ కేసుకు సంబంధించి వాద్రాకు ఈడీ మంగళవారం నోటీసులు జారీ చేసి తమముందు హాజరుకావాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. నోటీసులు అందిన అనంతరం ఆయన నడుచుకుంటూ కార్యాలయానికి వెళ్లారు. దాదాపు ఐదు గంటల పాటు– ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయగా.. బుధవారం కూడా హాజరుకావాలని ఆదేశించారు. ఈక్రమంలోనే ఆయన తాజాగా ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈసందర్భంగా వాద్రా లోపలికి వెళ్తుండగా ప్రియాంక ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం వాద్రాను అధికారులు విచారిస్తున్నారు. ప్రియాంక కార్యాలయంలోని వెయిటింగ్ రూమ్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలాఉండగా.. విచారణకు హాజరయ్యే సమయంలో వాద్రా ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇది చాలా దురదృష్టకరం. ప్రభుత్వ తప్పిదాలను బయటకు
చెప్పేవారిపై ఈడీతో సహా ఇతర ఏజెన్సీలు దాడులు చేస్తున్నాయి. దీన్ని దేశంలోని ప్రతిఒక్కరూ గమనిస్తున్నారు. ఈ ఏజెన్సీలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలా చేస్తున్నారు. నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా నేను పోరాటం చేస్తున్నా. అందుకే ఇది జరిగింది.
ప్రజలు నాతో ఉన్నారు. వారు నన్ను రాజకీయాల్లో చూడాలను కుంటున్నారని వాద్రా పేర్కొన్నారు. ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు–. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్ల భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.

# చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !

అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహతంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శతృవులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులను చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జివిస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా
చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు.

# చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో అధికారులు రంగం సిద్ధం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబోతోందం టున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీసారి ధాన్యాన్ని ఉంచేందుకు అవసరమయ్యే గోనే సంచుల కొరత తీవ్రమవుతున్న సంగతి తెలిసిందే. పంట కొనుగోలుకు అనుగుణంగా గోనెసంచులు అందుబాటులో
లేకపోతుండడం ఇబ్బందులకు కారణమవుతోంది. కొనుగోళ్ళు
ప్రారంభమైన కొద్దిరోజులకే గోనెసంచుల నిల్వలు అయిపోతున్న కారణంగా అధికారులు ఈ సంచుల కోసం నానా తంటాలు పడుతున్నారు. కాగా గోనే సంచులు సైతం బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం గోనే సంచుల వినియోగం కూడా తగ్గుముఖం పట్టడంతో వీటి ఉత్పత్తి పెద్దగా జరగడం లేదంటున్నారు. కేవలం ధాన్యంకోసం మాత్రం గోనె సంచుల అవసరం ఏర్పడుతోంది. ప్రతీఏటా పంటలను నిల్వ చేసేందుకు అవసరమయ్యే గిడ్డంగుల సౌకర్యం కొరతగా మారుతోంది.

# తిరుమల తులాభారం కానుకల గోల్‌మాల్

**తిరుమల:** గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి ఆలయంలో భారీ స్కాం జరిగిందని, కోట్లాది రూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేసారని టీటీడీ పాలకమండలి
సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారికి మొక్కులు చెల్లింపులో భాగంగా భక్తులు వివిధ రూపంలో తులాభారం సమర్పిస్తారని, తులా భారం ద్వారా నిత్యం 10 లక్షల రూపాయలు.. కానుకలను భక్తులు సమర్పిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్లాది రూపాయల తులా భారం కానుకలను స్వాహా చేశారన్నారు. తులా భారంలో అక్రమాలు జరిగినట్లు విజిలేన్స్ నివేదిక ఇస్తే.. అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి మిన్నకుండిపోయారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తులా భారంలో అక్రమాలపై విజిలేన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు. శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్ ఎగరడం.. నిఘా వైపల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రతా సిబ్బంది కొరత వుందని.. సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన తెలిపారు. త్వరలోనే యాంటీ డ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. కాగా తిరుమల శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతంలో మంగళవారం డ్రోన్ ఎగరడం కలకలం రేపింది.
అత్యంత పవిత్రమైన, భద్రతాపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో డ్రోన్ కెమెరాను అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను తిరుమల విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ మంగళవారం దాదాపు పది నిమిషాల పాటు– శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాను వినియోగించినట్లు– తెలిసింది. అంతకుముందు, ఉదయం నుంచే ఆ వ్యక్తి తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. డ్రోన్ గగనతలంలో ఎగురుతున్న విషయాన్ని గమనించిన విజిలెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రస్తుతం యూట్యూబర్ ను విచారిస్తున్నామని, డ్రోన్ కెమెరా మెమరీ కార్డును స్వాధీనం చేసుకొని అందులోని దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# పీఎఫ్ ఖాతా బోగస్ కంపెనీకి లింకైందా?




ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ కలిగిన ఉద్యోగులకు బిగ్ అలర్ట్. మీ పీఎఫ్ ఖాతా ఏదైనా బోగస్ కంపెనీకి లింకైందా? ఓసారి చెక్ చేసుకోండి. అలా అయితే మీ డబ్బులు మొత్తం ఖాళీ అవడమే కాకుండా మూన్ లైటింగ్ సమస్య ఎదుర్కోవలసి వస్తుంది. మరి ఎలా డీలింక్ చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓలో అకౌంట్ ఉన్న ఉద్యోగులందరికీ బిగ్ అలర్ట్. ఇటీవల హైదరాబాద్‌కి చెందిన ఓ ఉద్యోగి సైబర్ నేరగాళ్లకు లొంగకపోవడంతో అతడి ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ ను బోగస్ కంపెనీకి అనుసంధానం చేశారు. అది తెలియకుండా మరో కంపెనీకి ఇంటర్వ్యూకు వెల్లడంతో ఒకేసారి రెండు కంపెనీల్లో పని చేస్తున్నట్లు రికార్డుల్లో కనిపించింది. దీంతో మూన్ లైటింగ్ చేశారని ఉద్యోగం అవకాశం కోల్పోవాల్సి వచ్చింది. డిమాండ్ చేసిన డబ్బులు ఇవ్వలేదనే కారణంగా బోగస్ కంపెనీలకు పీఎఫ్ ఖాతాలను లింక్ చేస్తున్నారు నేరగాళ్లు. మీ ఖాతాను ఓసారి చెక్ చేసుకోండి. మీ పీఎఫ్ ఖాతా సైతం తెలియని కంపెనీకి లింక్ అయితే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

బోగస్ కంపెనీలకు లింకైన పీఎఫ్ ఖాతాలను తొలగించాలంటో గతంలో ఈపీఎఫ్ఓకు పరిపాలన, సాంకేతిక పరిమైన అడ్డంకులు ఎదురయ్యేవి. కానీ, ఇప్పుడు ఉద్యోగులే సొంతంగా బోగస్ కంపెనీ వివరాలను తొగించుకునేందుకు డీలింక్ ఆప్షన్ అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈపీఎప్ఓ రూల్స్ ప్రకారం ఒక వ్యక్తి ఒకేసారి రెండు కంపెనీల్లో పని చేయకూడదు. ఈ నిబంధనను ఆసరగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు ఉద్యోగులను డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వని వారి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను యూపీ, రాజస్థాన్, ఒడిశా, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో నమోదు చేసిన బోగస్ కంపెనీలకు జత చేస్తున్నారు. ఇలాంటి మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు ఇటీవల పెరగడంతో ఈపీఎఫ్ఓ డీలింక్ ఆప్షన్ తీసుకొచ్చింది.

### డీలింక్ ఎలా చేయాలి?

1పీఎఫ్ ఖాతాదారులు ముందుగా ఈపీఎఫ్ మెంబర్ పోర్టల్‌లోకి యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్ సాయంతో లాగిన్ కావాలి. 1హెూం పేజీలో వ్యూ ఆప్షన్లలో ఉండే సర్వీస్ హిస్టరీపై క్లిక్ చేయాలి. 1ఈ సర్వీసు హిస్టరీలో మీ పీఎఫ్ అకౌంట్, కంపెనీల పేర్లు కనిపిస్తాయి. మీ పీఎఫ్ ఖాతా తెలియకుండా ఏదైనా కంపెనీతో లింకై ఉంటే దాని పక్కనే డీలింక్ ఆప్షన్ కనిపిస్తుంది. 1బోగస్ కంపెనీకి చెందిన డీలింక్ ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. ఆ తర్వాత ఆధార్ లింక్ అయిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. 1ఈ ఓటీపీని ఎంటర్ చేసి సబ్మిట్ చేస్తే డీలింక్ ప్రక్రియ పూర్తవుతుంది. 1 ఆ తర్వాత సర్వీసు హిస్టరీ చెక్ చేస్తే డీలింక్ అయిన కంపెనీల వివరాలు కనిపించవు. 1ఒక వేళ ఉద్యోగి నిజంగానే ఒకేసారి రెండు కంపెనీల్లో పని చేస్తే, రెండు కంపెనీలు చందా చెల్లించినట్లయితే డీలింక్ చేసేందుకు కుదరదు. ఎర్రర్ వస్తుంది. 1డీలింక్ చేసే సంస్థ విషయంలో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ఈపీఎఫ్ఓ సూచిస్తోంది.

# లోన్ వడ్డీ రేట్లు పెంచిన రెండు దిగ్గజ బ్యాంకులు..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొద్ది రోజుల కిందట కీలక రెపో రేట్లను తగ్గించిన సంగతి తెలిసిందే. దీంతో బ్యాంకులు రెపో ఆధారిత వడ్డీ రేట్లను తగ్గించే పనిలో పడ్డాయి. ఇప్పటికే చాలా బ్యాంకులు తగ్గించేశాయి. ఇదే సమయంలో కొన్ని బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌లో కూడా కీలక మార్పులు చేశాయి. కొన్ని ఎంసీఎల్ ఆర్ పెంచగా.. ఇంకొన్ని తగ్గించాయి.

బ్యాంకుల్లో లోన్లు తీసుకునే వారికి ఇటీవల ఆర్బీఐ నిర్ణయంతో ఊరట కలిగిందన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఐదేళ్ల తర్వాత రెపో రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. దీంతో ఇదే సమయంలో రెపో ఆధారిత వడ్డీ రేట్లు ఇప్పటికే చాలా బ్యాంకుల్లో తగ్గాయి. దీంతో ఆయా లోన్లపై ఈఎంఐ లేదా టెన్యూర్ తగ్గుతుందని చెప్పొచ్చు. ఇంకా.. చాలా బ్యాంకులు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను కూడా ఫిబ్రవరి నెలలో సవరించాయి. రెండు బ్యాంకులు పెంచగా.. ఒక బ్యాంకు మాత్రం తగ్గించింది. కొన్నేమో యథాతథంగానే ఉంచాయి.

ఎంసీఎల్ఆర్ అంటే రుణ ఆధారిత వడ్డీ రేట్లు. దీనినే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు అంటారు. అం టే.. ఇక్కడ ఈ ఎంసీఎల్ఆర్ కంటే తక్కువ వడ్డీకి బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు వీల్లేదు. అన్ని బ్యాంకులకు ఒకే విధానం ఉండాలన్న ఉద్దేశంతో ఆర్బీఐ ఈ విధానం తీసుకొచ్చింది. ఎంసీఎల్ఆర్ పెంచితే.. లోన్ ఈఎంఐ




పెరుగుతుంది. ఎంసీఎల్ఆర్ తగ్గిస్తే.. లోన్ ఈఎంఐ తగ్గుతుందని చెప్పొచ్చు.

ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంకు.. ఎంసీఎల్ఆర్ తగ్గించింది. ఇక్కడ గరిష్టంగా 15 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఒక నెల టెన్యూర్‌పై ఎంసీఎల్ఆర్ 10 బేసిస్ పాయింట్లు తగ్గి 8.45 శాతం నుంచి 8.30 శాతానికి తగ్గింది. ఇక ఇతర టెన్యూర్లపై ఎంసీఎల్ఆర్ ఏం మారలేదు. ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ 8.35 శాతంగా ఉంది. 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.55 శాతంగా ఉంది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.90 శాతంగా ఉంది. ఏడాది ఎంసీఎల్ఆర్ చూస్తే 9.10 శాతంగా ఉంది. రెండేళ్ల ఎంసీఎల్ఆర్ ఇక్కడ 9.35 శాతం ఉండగా.. ఇవి ఫిబ్రవరి 12 నుంచి అమల్లోకి వచ్చాయి.

**అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు..**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎంసీఎల్ఆర్ స్వల్పంగా పెంచింది. ఇక్కడ ఓవర్‌నైట్ టెన్యూర్ ఎంసీఎల్ఆర్ 5 బేసిస్ పాయింట్లు పెరగ్గా 9.20 శాతానికి చేరింది. ఇందులో అన్ని టెన్యూర్లపై 9.20 శాతం నుంచి 9.45 శాతంగా ఉన్నాయి. ఫిబ్రవరి 7 నుంచి ఇవి వర్తిస్తున్నాయి. ఇక ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు.. పంజాబ్ నేషనల్ బ్యాంకులో లెండింగ్ రేట్లు 5 బేసిస్ పాయింట్ల మేర పెరిగాయి. ఇది అన్ని టెన్యూర్లపై వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. ఇక్కడ కనీసం 8.40 శాతం నుంచి గరిష్టంగా 9.35 శాతంగా ఎంసీఎల్ఆర్ ఉంది. ఇక ఐడీబీఐ బ్యాంకులో రుణ రేట్లు మారలేదు. ఇవి 8.45 శాతం నుంచి 10.15 శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడాలోనూ స్థిరంగానే ఉన్నాయి. దీంట్లో 8.15 శాతం నుంచి గరిష్టంగా 9 శాతంగా ఉంది. ఇది ఫిబ్రవరి 12 నుంచే అమలవుతోంది.



# మహీంద్రా ఈవీలకు డిమాండ్

మహీంద్రా అండ్ మహీంద్రాకు చెందిన ఈవీలకు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. సంస్థకు చెందిన ఎక్స్‌ఈవీ 9ఈ, బీఈ 6 మాడళ్లకు తొలిరోజే 30,170 బుకింగ్‌లు వచ్చాయని తెలిపింది. వీటి మొత్తం నికర విలువ రూ.8,472 కోట్లు(షోరూం ధర ప్రాతిపదికన).

మహీంద్రా అండ్ మహీంద్రాకు చెందిన ఈవీలకు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. సంస్థకు చెందిన ఎక్స్‌ఈవీ 9ఈ, బీఈ 6 మాడళ్లకు తొలిరోజే 30,170 బుకింగ్‌లు వచ్చాయని తెలిపింది. వీటి మొత్తం నికర విలువ రూ.8,472 కోట్లు(షోరూం ధర ప్రాతిపదికన). ఈ విషయాన్ని మహీంద్రా గ్రూపు చైర్మన్ ఆనంద్ మహీంద్రా తన ఎక్స్‌లో వెల్లడించారు. గత నెలలో అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ రెండు మాడళ్లపై ఈ శుక్రవారం నుంచి కమర్షియల్ బుకింగ్‌ను ఆరంభిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కారు రూ.18.9 లక్షల నుంచి రూ.30.5 లక్షల లోపు లభించనున్నది.




# ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత!

బ్యాంకులో పొదుపు ఖాతా అనేది దాదాపు అందరి వద్ద ఉంటుంది. సేవింగ్స్ అకౌంట్ లోని బ్యాలెన్స్ పైనా బ్యాంకులు వడ్డీ చెల్లిస్తాయి. బ్యాలెన్స్ బట్టి ఈ వడ్డీ ఉంటుంది. అయితే, ఈ ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లను తగ్గించి ఖాతాదారులకు షాకిచ్చింది. ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన కోటక్ మహీంద్రా బ్యాంక్ తమ ఖాతాదారులకు షాకిచ్చింది. తమ బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉన్న వారికి బ్యాడ్‌న్యూస్ చెప్పింది. పొదుపు ఖాతా వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. కోటక్ మహీంద్రా బ్యాంకులో రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు బ్యాలెన్స్ పై ఇస్తున్న పొదుపు ఖాతాలపై ఈ వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందని తెలిపింది. అకౌంట్ బ్యాలెన్స్ ఆధారంగా వడ్డీ రేట్లు అందిస్తోంది. సవరించిన కొత్త వడ్డీ రేట్లు ఫిబ్రవరి 17, 2025 నుంచే అమలులోకి తీసుకొస్తున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్లో పేర్కొంది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గిస్తున్నట్లు ఫిబ్రవరి 7, 2025 రోజున ప్రకటించిన సంగతి తెలిసిందే. రెపో రోటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. ఆర్‌బీఐ నిర్ణయం తర్వాత కోటక్ మహీంద్రా బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ల వడ్డీ రేటులో కోత పెట్టింది. రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల మధ్య బ్యాలెన్స్ ఉన్న ఖాతాలపై వడ్డీ రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టినట్లు కోటక్ బ్యాంక్ తెలిపింది. ఈ కోటక్ బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్లు, అందులోని బ్యాలెన్స్ ఆధారంగా తాజా వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

కోటక్ బ్యాంక్ డైలీ సేవింగ్స్ అకౌంట్స్ బ్యాలెన్స్ రూ.5 లక్షల వరకు ఉంటే వార్షిక వడ్డీ రేటు 3 శాతంగా ఉంది.

ఇప్పటి వరకు రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు 3.50 శాతం వడ్డీ ఇస్తుండగా దానిని 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టి 3 శాతానికి తగ్గించింది.

అలాగే రూ.50 లక్షల పైన బ్యాలెన్స్ ఉండే ఖాతాలపైనా వడ్డీ రేటులో 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఇప్పటి వరకు 4 శాతం వడ్డీ ఇస్తుండగా దానిని 3.50 శాతానికి తగ్గించింది.

ఈ కొత్త వడ్డీ రేట్లు రెసిడెంట్, నాన్ రెసిడెంట్ అకౌంట్లు రెండింటికీ వర్తిస్తాయని బ్యాంక్ తెలిపింది.

సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లు ఎలా లెక్కిస్తారు?

సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్ల లెక్కింపు ఏప్రిల్ 1, 2016 నుంచి త్రైమాసిక పద్ధతిన లెక్కిస్తున్నారు. డైలీ ప్రొడక్ట్ ఆధారంగా లెక్కించి మూడు నెలలకు ఒకసారి ఖాతాలో జమ చేస్తారు. ఆర్థిక సంవత్సరంలో జూన్ 30, సెప్టెంబర్ 30, డిసెంబర్ 31, మార్చి 31వ తేదీన ఖాతాల్లో వడ్డీ జమ చేస్తారు.

# నీరు లేక అల్లాడుతున్న పాకిస్తాన్..

## 700 అడుగులు తవ్వినా చుక్క నీరు రావట్లే..!



పాకిస్తాన్ నెత్తిపై మరో పిడుగు వచ్చిపడింది. ఇప్పటికే అప్పులు, విదేశీ మారక నిల్వలు అడుగంటిపోవడం, ఆకలి కేకలు, రాజకీయ అస్థిరత, ఆర్మీ నియంత్రణతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్న దాయాది దేశం ఇప్పుడు మరో సమస్యలో చిక్కుకుంది. నీరు లేక ఆ దేశం అల్లాడిపోతోంది. వందల అడుగుల లోతుకు వెళ్లినా నీటి చుక్క కానరావడం లేదు. దీంతో నీరు లేక పాక్‌వాసులు.. తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారు. దాయాది దేశం పాకిస్తాన్‌లో నీటి కొరత తీవ్ర స్థాయికి చేరుకుంది. అక్కడి భూగర్భ జలాలు వేగంగా అడుగంటిపోతున్నాయి. దీంతో ఎన్ని అడుగుల మేర తవ్వినా ఒక్క చుక్క నీరు కూడా కనిపించ దం లేదు. 700 అడుగులు తవ్వినా నీళ్లు రాకపోవడంతో.. పాక్‌వాసుల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే తిండి లేక విలవిలలాడుతుండగా మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు.. ఇప్పుడు నీటి సమస్య కూడా పెరిగిపోవడంతో.. ఏం చేయాలో, ఎలా బతకాలో అర్థం కాక పాకిస్తాన్ ప్రజలు అయోమయంలో మునిగిపోయారు. పాకిస్తాన్‌లో 1990ల్లో నీటి మట్టం 100 అడుగులు ఉండగా.. అప్పటి నుంచి క్రమంగా తగ్గుతూ వస్తూ ఇప్పుడు 700 అడుగులకు పడిపోయినట్లు అక్కడి శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇక ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రానున్నది వేసవి కాలం కావడంతో.. పరిస్థితి ఇంకెంత భయంకరంగా ఉంటుందోనని పాకిస్తాన్ సతమతంలో పడింది. ఇప్పటికే ఫిబ్రవరి, మార్చి నెలల్లో తక్కువ వర్షపాతం నమోదు అవుతుందని పాకిస్తాన్ వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్‌లో కరువు పరిస్థితులు ఎదురవుతాయని హెచ్చరించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో అలర్ట్ అయిన రావల్పిండి నగర నీరు, పారిశుద్ధ్య సంస్థ.. నగరంలో ప్రజల నీటి అవసరాలకు సంబంధించి ముందు జాగ్రత్తగా కీలక సూచనలు చేసింది. రావల్పిండి నగరాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటిస్తూ.. ప్రజలకు నీటి కొరత గురించి తీవ్ర హెచ్చరికలు చేసింది. ఇది కట్టుడు పళ్ల కంటే 300 రెట్లు ఉత్తమం! మరియు ధర చాలా చౌకగా ఉంటుంది

పాకిస్తాన్ వార్తాపత్రిక అయిన డాన్‌లో వచ్చిన ఒక రిపోర్ట్ ప్రకారం.. రావల్పిండిలోని గారిసన్ నగరంలో నివసిస్తున్న ప్రజలకు కరువు కారణంగా నీటి కొరత ఎక్కువగా ఏర్పడిందని రావల్పిండి నగర నీరు, పారిశుద్ధ్య సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ముహమ్మద్ సలీం అష్రఫ్ వెల్లడించారు. దీంతో పాటు జనాభా వేగంగా పెరుగుతుం డటం, అనేక ఆర్థిక కార్యకలాపాలు, వనరుల కొరత కూడా ఈ నీటి కొరతకు కారణం అమవుతున్నాయని చెప్పారు.

అయితే పాకిస్తాన్‌లో సీజన్‌లో వర్షాలు ఎక్కువగా కురవకపోవడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. చాలా కాలంగా వర్షాలు పడకపోవడంతో రిజర్వాయర్లు, భూగర్భ జల వనరుల్లో నీటిమట్టం వేగంగా తగ్గిపోయిందని ముహమ్మద్ సలీం అష్రఫ్ తెలిపారు. ఈ కారణంగానే పాక్ ప్రజలు నీటి కొరతను ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. రావల్పిండి నగరానికి ప్రతిరోజూ 68 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం అవుతాయని పేర్కొన్నారు. అయితే రావల్-ఖాన్పూర్ ఆనకట్టలు, 490కి పైగా బోర్లు సహా ప్రస్తుతం ఉన్న అన్నిరకాల నీటి వనరులను ఉపయోగించినా.. 51 మిలియన్ గ్యాలన్ల నీరు మాత్రమే అందుతోందని చెప్పారు. అంటే ఇప్పటికే రావల్పిండి నగరంలో నీటి సమస్య ఉందని.. రానున్న కాలంలో అది మరింత ఎక్కువ అయ్యే పరిణామాలు కనిపిస్తున్నాయని.. స్థానిక అధికారులు పేర్కొంటున్నారు.

## మరోసారి కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై దుమారం

# చైనాను శత్రువులా చూడొద్దు..

గతేడాది సార్వత్రిక ఎన్నికల సమయంలో సీనియర్ రాజకీయ నేత, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ మాజీ చైర్మన్ శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. దక్షిణ భారత ప్రజలు ఆఫ్రికన్లలా, ఉత్తరాది ప్రజలు అరబ్బులుగా, తూర్పున ఉండేవారు ప్రజలు చైనీయుల్లా ఉంటారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర విమర్శలకు కారణమయ్యాయి. ఇది కాంగ్రెస్ పార్టీని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఈ క్రమంలో ఆయనతో పార్టీ పదవులకు రాజీనామా చేయించింది.

కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని, వారి నుంచి వచ్చే ముప్పు ఊహించనివిధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. అంతేకాదు, ఆ దేశాన్ని గుర్తించి, గౌరవించాల్సిన సమయం వచ్చిందన్న పిట్రోడా... ఇకనైనా భారత్ తన వైఖరి మార్చుకొని శత్రువులా చూడటం మానుకోవాలని ఆయన సూచించారు. ఓ ఇంటర్వ్యూలో శ్యామ్ పిట్రోడా మాట్లాడుతూ.. చైనా పట్ల భారత్ అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరి ఇరుదేశాల మధ్య వైరాన్ని పెంచుతోందని అన్నారు.

"చైనా పట్ల భారత్ వైఖరి ముందు నుంచి ఘర్షణాత్మకంగానే ఉంది.. మనం అనుసరిస్తోన్న విధానం దేశానికి కొత్త శత్రువులను సృష్టిస్తోంది.. భారత్‌కు సరైన మద్దతు దక్కడం లేదు. ఇప్పటికైనా భారత్ వైఖరిలో మార్పు రావాలి.. ఇది కేవలం చైనాకు మాత్రమే కాదు ఇతర దేశాలకు వర్తిస్తుంది. అయినా చైనా నుంచి ఏమి ముప్పుందో నాకు అర్థం కావడం లేదదు. చైనాను అమెరికా తరచూ శత్రువుగా పేర్కొంటూ.. భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోంది.. అభివృద్ధి చెందుతున్న దేశాలు మరింత వేగంగా... పేద దేశాలు మరింత వేగంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది.. మరోవైపు, అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధి రేటు తగ్గుతోంది.. ఈ దేశాల జనాభాలో వృద్ధులు ఎక్కువగా ఉంటున్నారు.. ఇక, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో యువత ఎక్కువగా ఉంది.. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మనం ముందుకెళ్లాలి' అని పిట్రోడా సూచించారు. అన్ని దేశాలు ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా ప్రపంచ దేశాలు సంబంధాలు, కమ్యూనికేషన్ పెంచుకుని. అవసరమైన సమయంలో ఒకరొకరు సహకారం అందించు కోవాలని అన్నారు. కాగా, ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ పార్టీకి చైనా అంటే అమితమైన ప్రేమ అని, అందుకు పిట్రోడా వ్యాఖ్యలే నిదర్శనమని మండిపడింది.



**శ్యామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని, వారి నుంచి వచ్చే ముప్పు ఊహించనివిధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. అంతేకాదు, ఆ దేశాన్ని గుర్తించి, గౌరవించాల్సిన సమయం వచ్చిందన్న పిట్రోడా... ఇకనైనా భారత్ తన వైఖరి మార్చుకొని శత్రువులా చూడటం మానుకోవాలని ఆయన సూచించారు.**

'మన భూభాగంలో 40,000 చదరపు కిలోమీటర్లను చైనాకు అప్పగించిన వారికి ఇప్పటికీ ఆ దేశం నుంచి ఎటువంటి ముప్పు కనిపించడం లేదు.. కాంగ్రెస్ పార్టీకి చైనా పట్ల ఉన్న అమితమైన అభిమానం వెనుకున్న రహస్యం 2008 కాంగ్రెస్-చైనా కమ్యూనిస్ట్ పార్టీ మధ్య జరిగి అవగాహన ఒప్పందంలో దాగి ఉంది' అని బీజేపీ జాతీయ అధికారి ప్రతినిది తుహిన్ సిన్హా ఆరోపించారు.

అమెరికాలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చైనా సరిహద్దుల్లో వాస్తవాధీన రేఖ వెంబడి కొనసాగుతోన్న ఉద్రిక్తతల నివారణకు సాయం చేస్తానంటూ ట్రంప్ చేసిన ప్రతిపాదనను భారత్ సున్నితంగా తిరస్కరించింది. పొరుగు దేశాలతో ఉన్న వివాదాల పరిష్కారం కోసం భారత్ ఎప్పుడూ ద్వైపాక్షిక చర్చలనే మార్గంగా ఎంచుకుంటుందని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి స్పష్టం చేశారు. దీంతో శామ్ పిట్రోడా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే, పిట్రోడా వివాదాస్ప వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతేడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆయన భారతీయుల గురించి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఇది కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పడేయగా.. శామ్ పిట్రోడా వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటన చేసింది.

# ఢిల్లీ భూకంప సమయంలో "బూమ్" శబ్దాలు..

ఢిల్లీలో సోమవారం రోజు వేకువజామున భూకంపం సంభవించింది. విషయం గుర్తించిన ఢిల్లీ ప్రజలంతా ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. విపరీతంగా భయపడిపోతూనే చిన్న పిల్లలను ఎత్తుకుని, ముసలి వాళ్లను పట్టుకుని.. ప్రాణ భయంతో బిక్కుబిక్కుమంటూ రోడ్లపై కూర్చున్నారు. ఓవైపు భూమి కంపిస్తుండగానే.. మరోవైపు భారీ స్థాయిలో బూమ్ అంటూ శబ్దాలు రాగా.. మరింతగా వణికిపోయారు జనాలు. ఏం చేయాలో పాలుపోక నరకం చూశారు. అయితే ఈ బూమ్ శబ్దం రావడం వెనుక అసలు కారణం అదేనంటూ శాస్త్రవేత్తలు షాకింగ్ విషయాలు వెల్లడించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

సోమవారం వేకువజామున 5.36 గంటలకు ఢిల్లీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 4.0 తీవ్రతో భూమి కనిపించగా.. ప్రజలంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతుండగా.. భూకంప సమయంలో భారీ స్థాయిలో బూమ్ అంటూ శబ్దాలు వచ్చాయి. అవి కూడా వీడియోల్లో వినిపిస్తున్నాయి. అయితే ఇలా చప్పుళ్లు రావడం వెనుక మరేదో పెద్ద కారణమే ఉందని అంతా భావించారు. అది నిజమేనని శాస్త్రవేత్తలు తాజాగా వెల్లడించారు.

తక్కువ లోతులో ఉండే భూకంప కేంద్రం ఏర్పడినప్పుడు ప్రకంపన సమయంలో ఈ బూమింగ్ శబ్దాలు వినిపిస్తుంటా యని అమెరికా జియోలాజికల్ సర్వే నిపుణులు చెప్పుకొ చ్చారు. ఆ సమయంలో భూమిపై ప్రకంపనలు రావడంతోపాటు స్వల్ప కాలం వచ్చిన భూతరంగాలు గాల్లో కలిసి ధ్వని తరంగాలుగా మారతాయని వివరించారు. అధిక ఫ్రీక్వెన్సీ కంపనాల కారణంగా బూమ్ అనే శబ్దం వస్తుందని చెప్పారు. కొన్నిసార్లు కంపనాలు జరక్కపోయినా.. ఈ భారీ శబ్దాలు వచ్చే అవకాశం ఉందన్నారు. భూకంప కేంద్రం లోతు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువగా బూమ్ అనే శబ్దాలు వినిపిస్తాయని చెప్పారు. ఈరోజు ఢిల్లీ, బిహార్‌లో వచ్చిన ప్రకంపనల్లో భూకంప కేంద్రాలు 5 కిలో మీటర్ల నుంచి 10 కిలో మీటర్ల లోతులోనే ఉన్నాయని.. అందుకే పెద్ద ఎత్తున బూమ్ అనే శబ్దాలు వచ్చినట్లు వెల్లడించారు. ఇదంతా ఇలా ఉండగా.. మళ్లీ ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూకంపాలు వచ్చే అవకాశం ఉందని.. ప్రజలంతా చాలా జాగ్రత్తగా ఉండాలని నేరుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే వెల్లడించారు. చూడాలి మరి ముందు ఏం జరగనుంది అనేది.

# ఒకే ఇంట్లో శవాలై తేలిన కుటుంబ సభ్యులు..

కర్ణాటకలోని మైసూరులో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం కలవరపాటుకు గురి చేసింది. మైసూరులోని విశ్వేశ్వరయ్య నగర్‌లో సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన వెలుగు లోకి వచ్చింది. ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఒక కుటుంబ ంలో ఏకంగా నలుగురు వ్యక్తులు విగత జీవులుగా కనిపించడంతో మృతులను మైసూరులో వ్యాపారం చేస్తున్న చేతన్(45), అతని భార్య రూపాలి (43), వారు కుమారుడు కుశాల్(15), చేతన్ తల్లి ప్రియంవద(65)గా పోలీసు అధికారులు గుర్తించారు. వ్యాపారి చేతన్ మొదట తన భార్య, కుమారుడు, తల్లికి విషమిచ్చి వారు చనిపోయారు అని నిర్ధారించు కున్న తర్వాత తాను ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి నట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. వీరి ఆత్మహత్యకు అప్పుల బాధలే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులే వారిని ఆత్మహత్య కు ఉసిగొల్పినట్లు భావిస్తున్నారు. ఈ దారుణానికి ఒడిగట్టే ముందు చేతన్ అమెరి కాలో ఉంటున్న తన సోదరుడికి కాల్ చేసి, తన ఆర్థిక సమస్యల గురించి చెప్పుకున్నాడని, అప్పుల ఒత్తిడి తట్టుకోలేక కుటుంబంతో సహా ప్రాణాలు తీసుకుంటు న్నట్లు చెప్పి ఫోన్ కట్ చేసినట్లు పోలీసులు వివరాలు తెలిపారు.



# గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కారం చేయాలని జాయింట్ కలెక్టర్ వినతిపత్రం అందజేసిన వీఆర్ఏలు

బద్వేలు ఉదయం ప్రతినిధి

2014 సంవత్సరం నుంచి గ్రామ సేవకులకు వేతనాలు పెంచలేదని వేతనాలు పెంచాలని వీఆర్ఏ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ ,యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర వెంకటపతి , జిల్లా కోశాధికారి అశోక్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, శివ,వెంకటసుబ్బయ్య లు విజ్ఞప్తి చేశారు. ఇచ్చే వేతనం ఏ మూలకు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన వీఆర్ఏల సమస్య లు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదు. రాష్ట్రంలో మంత్రులు ముఖ్యమంత్రులు మారుతున్నారు కానీ, వీఆర్ఏల కష్టాలు సమస్యలు తీర్చేవారు లేరని తెలిపారు.ప్రక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుంది. ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్న కనికరించడం లేదు. . చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో ప్రమోషన్ వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నామినీలుగా గా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించడం లేదు. ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుంది. దళిత గిరిజన మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు వీఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. పెరిగిన ధరలకు అనుకూలంగా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, అటెండర్ నైట్ వాచ్మెన్ ప్రమోషన్ల శాతాన్ని 70 శాతం కు పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దుచేసి, అర్హులైన వీఆర్ఏలకు అటెండర్ నైట్ వాచ్మెన్ గా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు.

## వక్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

కారంపూడి లో ముస్లిం లు శాంతి ర్యాలీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ వినతి పత్రం

కారంపూడి, ఉదయం న్యూస్, ఏప్రిల్ 16



: వక్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం కారంపూడి మండల కేంద్రంలో ముస్లిం సోదరులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు కారంపూడి తాహాశీల్దార్ కార్యాలయనికి ర్యాలీగా వెళ్లి తాహాశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ కు వినతి పత్రం అందజేశారు.

## ఏపీ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ గా అంజనీ కుమార్ నియామకం:

ఏపీ, ఉదయం న్యూస్



సీనియర్ ఐపీఎస్ అధికారి అంజనీ కుమార్ కు కీలక పదవి దక్కింది ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ గా నియామకం అయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇటీవల ఏపీకి వచ్చారు సీనియర్ ఐపీఎస్ అధికారి అంజనీ కుమార్.
అయితే ఈ నేపథ్యంలోనే తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లిన సీనియర్ ఐపీఎస్ అంజనీ కుమార్ కు పోస్టింగ్ ఇచ్చింది చంద్రబాబు నాయుడు సర్కార్. ఏపీ జైల శాఖ డైరెక్టర్ జనరల్ గా అంజనీ కుమార్ నియామకం అయ్యారు. ఏపీ రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ గా అభిలాషను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## కొలిమిగుండ్లలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు...


కొలిమిగుండ్ల, ఏప్రిల్ 16, (ఉదయం న్యూస్):



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బ్రీడ్స్ యూత్ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను బుధవారం నాడు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బ్రీడ్స్ యూత్ సభ్యులు వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉసేనయ్య, బ్రీడ్స్ యూత్ సభ్యులు రవికుమార్, రామాచారి, కుమార్, వెంకటేష్, అన్వేష్, రాజేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే అక్కడే జైలు కట్టి అందులోనే వేస్తాం:సుప్రీంకోర్టు ధ్వజం

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కోను విధించారు.కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు.

# సైదాపూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్షా 116 చొప్పున 60 మందికి చెక్కుల పంపిణీ
అనంతర విశాల సహకార పరపతి సంఘం లి. సైదాపూర్ మండలం ఆధ్వర్యంలో సైదాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, విశాల సహకార పరపతి సంఘం మండల అధ్యక్షుడు కొత్త తిరుపతి రెడ్డి, ఆర్డీవో రమేష్ , ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.
ఒకటో తేదీ పోతారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాంఎక్కడైనా అవసరముంటే అదనంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇస్తున్నాం.
గత పంట కు సంబంధించిన సన్న వడ్లకు బోనస్ పెండింగ్ బిల్లులు లేవు ఎవరికైనా పేమెంట్ కాకపోతే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురండి
ఇప్పుడు కూడా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం.
ఎవరు బయట అమ్ముకోవద్దు
అవే వడ్లు సన్న బియ్యం రూపంలో మనకు వస్తున్నాయి దేశంలోనే మొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది.
200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాంరైతులకు రుణమాఫీ పూర్తి చేశాం.168 కళ్యాణ లక్ష్మి చెక్కులు ఈ మండలానికి వచ్చాయిగురుకుల పిల్లలకు మెస్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగింది.ధాన్యం కొనుగోలు లో ఎక్కడ అదనపు తూకం ఉండదురైతులకు ఏ కష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నాంసన్న బియ్యం పంపిణీ అద్భుతంగా జరిగింది.మా పైసలతో అంటున్న కేంద్ర ప్రభుత్వం మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదుసన్న బియ్యం మీ ఇళ్లలోకి వచ్చి భోజనం చేస్తా.నీళ్ల కొరత ఉంటే చెప్పండిధరణి స్థానంలో భూ భారతి చట్టం తెచ్చాంరెవెన్యూ పరమైన భూపంచాయతీ ఉండద్దు భూమి అంటే ఆత్మగౌరవం అలాంటి పంచాయతీ లు ఇక ఉండదుఎస్సీ వర్గీకరణ పై చారిత్రక నిర్ణయం తీసుకున్నాం దేశంలోనే మొదటిసారి చట్టం తెచ్చాం.
బీసీ కుల గణన చేశాం రిజర్వేషన్ల పెంపు చట్టం తెచ్చాం.
ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందిఇందులో రాజకీయ జోక్యం ఉండదు ఇళ్లు లేని పేదలకు ఇళ్లు మొదటి దశలో 3500 నియోజకవర్గంలో ఉంటుంది.

# రేవంత్ సర్కారును పడగొట్టేటందుకు సుపారి.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తెలంగాణ పాలిటిక్స్ లో కొత్త దుమారం
హాట్ టాపిక్ గా దుబ్బాక ఎమ్మెల్యే వ్యాఖ్యలు
కొత్త కామెంట్స్ పై మంత్రుల ఆగ్రహం
ఆ మాటల వెనుక కేసీఆర్ ఉన్నారని విమర్శలు,
ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు డబ్బులు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారంటూ దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్?గా మారాయి. ప్రజాస్వామ్య బద్ధంగా ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంపైనా ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు డబ్బుల అంశాన్ని ఎవరూ ప్రస్తావించలేదు. అయితే కొత్త ప్రభాకర్ రెడ్డి మాత్రం వ్యాపారులు డబ్బులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే కుట్ర జరుగుతోందా? అన్న చర్చ మొదలైంది.



అప్పుడు జాతర ఇప్పుడు పాతర,
ఫిరాయింపులను ప్రోత్సహించటంలో కేసీఆర్?కు ఘన చరిత్రే ఉంది. పదేండ్లు అధికారంలో ఉన్నపుడు టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్సీలు, నలుగురు ఎంపీలను ప్రలోభాలకు గురిచేసి ఒత్తిడి పెట్టి ఏదో ఒక రూపంలో బీఆర్ఎస్?లోకి లాక్కున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. తాము అధికారంలో ఉన్నపుడు ఎలాంటి పనులుచేసినా చట్టబద్ధమే, అంతా న్యాయబద్ధంగా చేసినట్లేనని, అదేపనిని తాము ప్రతిపక్షంలో ఉన్నపుడు అధికార పార్టీ చేస్తే రాజ్యాంగవిరుద్ధం, చట్టవ్యతిరేకం, ప్రజాస్వామ్యానికి పాతర అనే విషయాలు గుర్తుకొస్తాయనే విమర్శలున్నాయి. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తమ పార్టీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేరినప్పుడు జాతర చేసుకున్న గులాబీ నేతలు.. ఇప్పుడు ప్రజాస్వామ్యానికి పాతరంటూ గగ్గోలు పెడుతుండటం గమనార్హం.
ఎమ్మెల్యేలను కొంటరా:కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారన్న ఆరోపణలు కాంగ్రెస్ వైపు నుంచి వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేల బలం కేవలం 28 మాత్రమే. అధికారంలోకి రావాలంటే ఇంకా 33 మంది ఎమ్మెల్యేలు కావాలి. ప్రభుత్వాన్ని పడగొట్టడం కాదు కాదా.. కనీసం అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సరిపోయేంత బలం కూడా లేదనేది నిష్టుర సత్యం. కానీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాత్రం ఈ వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొట్టమొదటి సారి డబ్బుల అంశం తెరపైకి రావడం కొత్త దుమారంగా మారింది.




## తెలంగాణ భూభారతి పోర్టల్ ద్వారా ల్యాండ్ రికార్డ్స్ ఎలా చెక్ చేయాలో తెలుసుకుందాం:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన భూభారతి పోర్టల్ ల్యాండ్ రికార్డ్స్ వ్యవస్థలో ఒక విప్లవాత్మకమైన మార్పు తెచ్చేందుకు సిద్ధమైంది. ఈ పోర్టల్ ను సీఎం రేవంత్ రెడ్డి ఏప్రిల్ 14వ తేదీ శిల్పకళా వేదికలో అధికారికంగా ప్రారంభించారు.
ఫీచర్స్ ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం:
భూమి రికార్డుల డిజిటలైజేషన్ భూభారతి పోర్టల్ ద్వారా సులభతరం అవుతుంది ముఖ్యంగా భూమికి సంబంధించిన రికార్డులన్నింటినీ డిజిటల్ రూపంలో భూ యజమానుల వివరాలను సైతం తెలుసుకునే అవకాశం ఈ పోర్టల్ ద్వారా కలుగుతుంది.
జిపిఎస్ ఆధారిత సర్వే నిర్వహించడం ద్వారా భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించే అవకాశం కలుగుతుంది. తద్వారా భూముల వివాదాలను తగ్గించే వీలు ఉంటుంది.
భూధార్ నెంబర్ నెంబర్ ద్వారా భూమిలో వివరాలను సులభంగా గుర్తించే అవకాశం లభిస్తుంది
ఇకపై భూముల రిజిస్ట్రేషన్ లో మ్యుటేషన్లు, అప్పీల్స్, సమీక్షలు, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవడము, నాలా రిజిస్ట్రేషన్ వాటి సేవలన్నింటికీ ఇది ఒకే ప్లాట్ ఫారంగా పని చేయనుంది. తద్వారా పలు రకాల భూ సంబంధిత సేవలు సులభతరం కానున్నాయి.
భూమి సంబంధిత వివాదాల వాటి పరిష్కారాలు న్యాయస్థానాలకు వెళ్లకుండానే రెవెన్యూ శాఖ ద్వారా పరిష్కరించేందుకు అప్పీల్స్ వ్యవస్థను కూడా ఇందులో ఏర్పాటు చేయనున్నారు. తద్వారా భూమి వివాదాలు పరిష్కారం అవుతాయి.
ప్రస్తుతం భూభారతి పోర్టల్ సేవలు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు.
భూభారతి పోర్టల్ ద్వారా ల్యాండ్ రికార్డ్స్ ఎలా చెక్ చేయాలో తెలుసుకుందాం:
భూభారతి పోర్టల్ ద్వారా ఇప్పుడు మీ భూమికి సంబంధించిన వివరాలు తెలుసుకోవడం అనేది చాలా సులభతరం అవుతుంది ముఖ్యంగా. భూభారతి అధికారిక పోర్టల్ ద్వారా మీరు ఈ వివరాలను మీ పట్టా పుస్తకం ద్వారా తెలుసుకోవచ్చు. అయితే ప్రస్తుతం వెబ్సైట్ ఇంకా పైలట్ ప్రాజెక్టులో ఉన్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకు కాస్త సమయం పట్టే అవకాశం ఉంటుంది.స్టెప్ బై స్టెప్ గైడ్: భూభారతి పోర్టల్‌లో ల్యాండ్ రికార్డ్స్ చెక్ చేయడంస్టెప్ 1: ముందుగా భూభారతి కి సంబంధించిన అధికారిక వెబ్ సైట్లోకి వెళ్ళండి.
భూభారతి పోర్టల్ అధికారిక వెబ్‌సైట్ ఇదే.

## తెలంగాణా రాష్ట్రంలో ఏసిబి గట్టిగనే పని చేస్తుంది అనిపిస్తుంది:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మొదటి బంగారు కొండలంచం 25 వేలు తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డ అసిఫాబాద్ ఎస్సై రాజ్యలక్ష్మి,రెండవ బంగారు కొండలంచం 18 వేలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ నల్గొండ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఇన్చార్జ్ ఆఫ్ ఎడి, మిర్యాలగూడ సోమేశ్వర్.మూడవ బంగారు కొండ
లంచం 20 వేలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ టిఎస్ ఆర్ టి సి హుజురాబాద్ డిపో మేనేజర్ సామల శ్రీకాంత్, హుజురాబాద్ డిపో మేనేజర్ ముచ్చటైతే మంచిగుంది.. ఏదో తప్పు దొరకబట్టి, ఓ ఛార్జీ మోమో ఇవ్వాలే ఆ మోమో తీయ్యాలంటే ఇన్ని పైసలు దంచాలే,గీ చార్జీ మోమోల ఇచ్చుడు తీసుడు దందా ఏయే శాఖల్లో ఉందో ఏసీబి అధికారులు దృష్టి సారించాలే,ఏది ఏమైన గుడ్ జాబ్ ఏసిబి, ఒకే రోజు మూడు కేసులంటే మాములు విషయం కాదు. ఈ భయంతో అధికారులు అవినీతిని తగ్గించుకుంటే ప్రజలకు సామాన్యులకు మేలు జరుగుతది.

# అఘోరీ శ్రీనివాస్‌పై సంచలన ఆరోపణలు.?

## తనను పెళ్లి చేసుకున్నాడంటూ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు.!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీ శ్రీనివాస్?పై తెలంగాణ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు అందింది. హైదరాబాద్ రాణిగంజ్ బుద్ధ భవన్‌లో ఉన్న మహిళా కమిషన్ కార్యాలయానికి వెళ్లిన కరీంనగర్?కు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేసింది. అఘోరి శ్రీనివాస్ తనను పెళ్లి పేరుతో వాడుకుని వదిలేశాడంటూ కమిషన్ ఎదుట భాదితురాలు వాపోయింది. తన జీవితాన్ని నాశనం చేశాడని, వర్షిణి అనే మరో యువతిని వివాహం చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది.అమాయక మహిళల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అఘోరీపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది. పెళ్లైన విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని అఘోరీ బెదిరిస్తున్నాడని వాపోయింది. తనలాంటి మహిళలు చాలా మందిని అతను మోసం చేశాడని, అందరూ ధైర్యంగా బయటకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆమె కోరింది. తన వద్ద డబ్బులు తీసుకుని మానసికంగా హింసించాడని చెప్పింది. నగ్నపూజలు చేయిస్తానని చెప్పి నగదు తీసుకుని మోసం చేశాడని బాధితురాలు చెబుతోంది. కాగా, రూ.9.08 లక్షలు తీసుకుని మోసం చేశాడంటూ సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబరాబాద్ మోకిలా పోలీసులు కేసు నమోదు చేశారు. 308, 301, 351, 352 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు పెట్టారు.మరోవైపు వర్షిణి తల్లిదండ్రులు, అన్నలు మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. వర్షిణిని అఘోరి శ్రీనివాస్ నమ్మించి మోసం చేసి పెళ్లి చేసుకున్నాడని ఆరోపించారు.

# ఆ 15 కోట్ల రూపాయల మాటేమిటి

**నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు కానీ నిధులు ఇవ్వలేదు**

**ప్రభుత్వ కార్యాలయాలకు మహర్దశ వచ్చినట్లే వచ్చి**

**కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ లోని మూడు కీలక కీలక ప్రభుత్వ కార్యాలయాలకు మహర్దశ పట్టినట్లే పట్టి నిధులు మంజూరు కాకపోవడంతో వాటి పరిస్థితి యదా రూపంలో ఉన్నాయి బద్వేలు తాసిల్దార్ కార్యాలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం మండల అభివృద్ధి కార్యాలయం ఉన్నాయి ఈ మూడు కార్యాలయాలు స్థానిక పోరుమామిళ్ల రోడ్డులో రహదారి పక్కనే ఉండడం విశేషం సబ్ రిజిస్టర్ కార్యాలయం తాసిల్దార్ కార్యాలయానికి ఘనమైన చరిత్ర ఉంది 1920లో అప్పటి బ్రిటిష్ పాలకులు వీటిని నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది మండల అభివృద్ధి కార్యాలయం మాత్రం నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించారు
ఈ మూడు కార్యాలయాల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది బద్వేల్ లో చిన్నపాటి వర్షం కురిసిన కార్యాలయాలు జలమయంగా మారుతాయి ఈ పరిస్థితి ఇప్పటిది కాదు ఎప్పటినుంచో ఉంది తాత్కాలిక మరమ్మతులతో అధికారులు సరి పెడుతున్నారు బ్రిటిష్ హయాంలో నిర్మించిన తాసిల్దార్ కార్యాలయం ఒకప్పుడు బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాలతో పాటు పక్కనే ఉన్న బ్రహ్మంగారిమఠం మండలం కూడా ఈ కార్యాలయం పరిధిలో ఉండేది అప్పట్లో తాలూకా వ్యవస్థ ఉండేది మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత తాసిల్దార్ కార్యాలయం బద్వేల్ మండలానికి పరిమితం అయింది ఇక సబ్ రిజిస్టర్ కార్యాలయం విషయానికి వస్తే దీనిని కూడా బ్రిటిష్ హయాంలోనే నిర్మించారు నియోజకవర్గంలోని ఆరు మండల తో పాటు బ్రహ్మంగారి మఠం మండల ప్రజలకు కూడా సేవలు అందిస్తున్నారు ఈ భవనం కూడా శిధిలావస్థకు చేరుకుంది
ఈ రెండు భవనాలు నిర్మించి 106 సంవత్సరాలు అవుతుంది
బద్వేల్ తో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలోని మిగిలిన మండలాల ప్రజలు తమ భూములు ఆస్తులు రిజిస్టర్ చేసుకోవాలంటే కార్యాలయానికి రావలసి ఉంది ఇక మండల అభివృద్ధి కార్యాలయానికి కూడా ఘనమైన చరిత్ర ఉంది బద్వేలు బాలికల ఉన్నత పాఠశాల ఈ భవనంలోనే ఒకప్పుడు ఉండేది బాలురు బాలికలు కలిసి స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకునేవారు అప్పట్లోనే బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగానే ఒక ప్రభుత్వ భవనం ఉండడంతో ఆ భవనంలో బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటు చేశారు ఆ భవనములో బాలికల ఉన్నత పాఠశాల తో పాటు అప్పుడప్పుడు బద్వేలు మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుల సమావేశాలు జరుగుతుండేవి ఇదంతా గతం మండల వ్యవస్థ వచ్చిన తర్వాత ఈ భవనాన్ని మండల అభివృద్ధి కార్యాలయానికి కేటాయించారు మొదటి మండల అధ్యక్షుడు బిసి సుబ్బారెడ్డి ఇక్కడే మండల అధ్యక్షుడుగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు ఆ తర్వాత ఆ కార్యాలయంలోనే ఆయనకు ఒక గది కేటాయించారు ఇంతటి మహత్తర చరిత్ర ఈ కార్యాలయానికి ఉంది ఈ భవనం కూడా ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది రెండు సంవత్సరాల క్రితం బద్వేల్ కొచ్చిన అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ భవనాల గురించి వాటి పరిస్థితి గురించి స్థానిక మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి చెప్పడం జరిగింది స్పందించిన అప్పటి ముఖ్యమంత్రి ఈ మూడు కార్యాలయాల నూతన భవనాల కోసం 15 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు భారీ బహిరంగ సభలో ప్రజల సమక్షంలో చెప్పడం జరిగింది హామీ ఇప్పటివరకు అమల్లోకి రాలేదు నిధులు కూడా విడుదల కాలేదు దీంతో ఈ మూడు కార్యాలయాల పరిస్థితి మరింత క్షీణించింది

## శివయ్య దర్శనం ఎంతో ప్రశాంతం

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఏప్రిల్ 16**



శివయ్య దర్శనం మనస్సు కు ఎంతో ప్రశాంతతను ఇస్తుందని సినీ గాయకురాలు సమీరా భరద్వాజ్ తెలిపారు. ఆమె బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయం కు విచ్చేశారు. రాహుకాల సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని గురు దక్షిణామూర్తి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం తీసుకున్నారు ఆలయ అధికారులు సమీరా భరద్వాజ్ కు స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం సమీరా మీడియాతో మాట్లాడుతూ శివయ్య ఆశీస్సులతోనే చక్కటి పాటలు పాడే అవకాశాలు వస్తున్నాయన్నారు. శివపార్వతుల దీవెనల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయం కు వచ్చినట్లు వివరించారు.

## ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**హుజురాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో తుమ్మనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాలు పనితీరును పరిశీలించారు. కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరు వేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.
నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా కొనుగోళ్లు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం వచ్చేలా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.
కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చే మహిళలకు, ఉపాధి హామీ కూలీలకు 'ఆరోగ్య మహిళ' ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ కనకయ్య, ఎంపిడిఓ సునీత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈఓ సౌమ్య ఉన్నారు.

# ప్రజాసేవకే నా జీవితం

**దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ,**

**నియోజవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి చూపిన రాజకీయ మార్గంలో నా అడుగులు,**

**పదవులపై ఏనాడు ఆశపడలేదు**

**చంద్రబాబు నాయుడు,లోకేష్ లు ఏ పదవి ఇచ్చినా దాని కి న్యాయం చేస్తా**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేల్ ఉదయం ప్రతినిధి**

సాధారణంగా రాజకీయ నాయకులు పదవులపై ఆశలు పెంచుకొని ప్రజలతో ఓట్లు వేయించుకొని పదవులువచ్చాక ప్రజల కష్టాలను మర్చిపోతారు.కానీ బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు 32 సంవత్సరాల నుండి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ శాసనసభ్యులు విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితిష్ రెడ్డి నేర్పిన రాజకీయ బాటలో నిరంతరం అట్లూరు మండలం బద్వేల్ మండలం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తూ సత్యం, ధర్మం, నీతి నిజాయితీగా రాజకీయం చేస్తున్నాడు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి దేనిలో లేదని ఆయన అన్నారు. నేను గత కొన్ని సంవత్సరాల నుండి అట్లూరు మండలంలోని 12 గ్రామపంచాయతీలలో బద్వేల్ పట్టణంలోని కొన్ని వార్డులలో నీ ప్రజలకు సేవలు అందిస్తున్నాను అని ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ ఫలాలను గ్రామాలలో నివాసం ఉంటున్న నిరుపేదకుటుంబాలకు,అనారోగ్య బాధితులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను పార్టీ ఇంచార్జ్ నేతృత్వంలో పరిష్కారం చేసుకుంటున్నామని, పెన్నస్లు గ్రామాల్లో రోడ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అట్లూరు మండలం లో ఉన్న రైతులు పంటలను కాపాడుకునేందుకు చెరువులకు నీటిని అందించుటకు తెలుగు గంగకాలవ రిపేర్లు మరమ్మత్తులు కాలువ నిర్మాణాలకు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 1000 వీధిలైట్ల కోసం సొంత నిధులు వెచ్చించడం ఇలా నేను ఏ పని చేసినా ప్రజలతో ఎలాంటి పైసలు ఆశించకుండా వాళ్ల పనుల కోసం నా వ్యక్తిగత డబ్బులను ఖర్చు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కృషి ఇన్ఫ్రాటెక్ కంపెనీలో సుమారు రెండువేల మందికి పైగా జీవనోపాధి కల్పించడం జరిగిందని, కొన్ని గ్రామాలలో మంచినీటి సమస్య ఉందని నా దృష్టికి రావడంతో 4మంచినీటి ప్లాంట్లకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇలాంటివి ఎన్నో ముఖ్యమైన పనుల కోసం నిరంతరం ప్రజలకు విజయమ్మ, రితిష్ రెడ్డి ల అండతో నేను సేవ చేయడానికి ముందు ఉంటానని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. నా సొంత డబ్బులతోనే 50 కి పైగా నూతన దేవాలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. వీరారెడ్డి విజయమ్మ రితీష్ రెడ్డి నేర్పిన రాజకీయంలో నేను ఉన్నన్ని రోజులు ప్రజలకు నిరంతరం సేవకుడినిగా సేవలు అందిస్తూ ఉంటానని ఆయన తెలిపారు. అదేవిధంగా నా కష్టాన్ని గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ బాబు నాకు ఎలాంటి పదవి ఇచ్చినా దానికి సంపూర్ణ న్యాయం చేస్తానని ఆయన అన్నారు. గత 32 సంవత్సరాల నుండి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు రితీష్ రెడ్డిల చూపిన మార్గంలో నీతి నిజాయితీతో ప్రజలకు సేవలు అందించడానికి కారకులు కావున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని మునుముందు రాజకీయాల్లో వారి ఆశీర్వాదం నాపై ఉండాలని ఆయన కోరారు.

**"క్రియాశీల నాయకులు సూర్యనారాయణ రెడ్డి"**
**జొన్నవరం అరవశ్రీనువాసులరెడ్డి**

మంచూరు సూర్యనారాయణ రెడ్డికి కులమత బేధాలు ఉండవని ఆయన వాటిని పక్కన పెట్టి మనుషులందరూ సమానం అని చూసే వ్యక్తి మంచూరు సూర్యనారాయణ రెడ్డి అని మా అట్లూరు మండలానికి ఆయన గత కొన్నిసంవత్సరాల నుండి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డి సహకారంతో సేవలందిస్తున్నారని, రాజకీయ మార్గంలో వారు సహనం ఓర్పుతో ప్రజల మధ్య లో ఉంటూ ప్రజల సమస్యల్లో లీలమై సమస్యలను పరిష్కరిస్తున్నాడని ఆయన కష్టానికి సరైన ఫలితం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టాలను, రైతుల కష్టాలను మంచూరు సూర్యనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే తక్షణమే పరిష్కారం చేసే వారని మా బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలందరూ దివంగత వీరారెడ్డిని, మాజీ ఎమ్మెల్యే విజయమ్మను, రితీష్ రెడ్డిని, మంచూరు సూర్యనారాయణ రెడ్డిలని ఒక దేవుడిలా కొలుస్తారని ఇలాంటి నాయకులు రాజకీయాలలోఎల్లకాలం ఇలాంటి మంచి నాయకులు ఉండాలని తెలిపారు.



అదేవిధంగా అట్లూరు మండలం ,బద్వేల్ పట్టణం ల లో గ్రామ ప్రజల సమస్యల్లో భాగంగా పంచుకొని గ్రామాలకు ప్రజలకు వెన్నుముకగా నిలిచిన లాంటి మంచి నాయకుడు మా గ్రామాల
మధ్యన ఉన్నందుకు మేము ఎంతో పుణ్యం చేసుకున్నామని అట్లూరు మండలం, బద్వేల్ పట్టణ ప్రజలు అంటున్నారు. మంచూరు సూర్యన.

## బీసీ బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేయాలి:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బీసీల హక్కులను కలరాస్తే బీసీల ఉద్యమం ఉధృతం చేస్తాం
దేశ స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్న బీసీలకు సరైన వాటా దక్కడం లేదని, మీడియా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు మాట్లాడారు. బీసీల జనాభా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీల వాటా తేల్చాల్సిందేనని, స్వాతంత్రం రాకముందు జరిగిన కుల గణన నిర్దేశంతోనే పరిపాలన కార్యాచరణ జరిగిందని, అనేక ఉద్యమాల ఫలితంగానే నేడు కాంగ్రెస్ పార్టీ బీసీల కుల గణన చేపట్టడం జరిగిందని వడ్డేపల్లి హనుమంతు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న 46 శాతం బీసీల రిజర్వేషన్ అమలు చేయాలని, దీన్ని పార్లమెంట్లో బీసీ బిల్లు ఆమోదింప చేయాలని, బీసీ ఉద్యమకారులు ముందుకు రావాలని, బీసీల అభివృద్ధి కోసం చేస్తున్న పోరాట యోధులకు సంపూర్ణ మద్దతు ఉంటుందని, తెలంగాణ రాష్ట్రంలో కులగనలతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 46 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, తమ హక్కుగా బీసీలకు విద్య ,ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో బీసీల వాటా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తేల్చాల్సిన బాధ్యత వారిపై ఉందని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

## ముస్లింల వాక్స్ సవరణ బిల్లు ముస్లింలు హక్కులను హరించడానికి: ముస్లిం జేఏసీ

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



ముస్లింల వక్ఫ్బోర్డు సవరణ బిల్లును ఆమోదించి ముస్లింల హక్కులను హరించ డానికి వక్స్ బోర్డ్ సవరణ బిల్లును తీసుకువచ్చారని ముస్లిం పెద్దలు బుధవారం నాడు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా బేతంచర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముస్లిం పెద్దలు మూర్తు జావలి, ఖాజా హుస్సేన్, పిట్టల జాకీ లు మాట్లాడుతూ స్వాతంత్రం రాకపూర్వమే వాక్స్ బోర్డ్ ఏర్పాటు చేశారని వాక్స్ బోర్డ్ ఆధీనంలో దర్గాలు, మసీదులకు చెందిన భూములు ఉన్నాయని వాటిని వాజేయడానికి వక్ఫ్బోర్డు సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని దీనిని ముస్లిం లు అందరూ వ్యతిరేకిస్తున్నారని తెలియజేశారు. ముస్లింలందరూ భారతీయులని భారత దేశము లౌకిక రాజ్యమని కుల మతాలకు తావు లేకుండా అందరూ కలిసి జీవిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం విడదీసే విధానాలను చేస్తుందని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వక్స్ బోర్డ్ సవరణ బిల్లుపై వ్యతిరేకంగా ఫీల్ వేసి ముస్లింలకు మద్దతుగా నిలిచారని అన్నారు. అదేవిధంగా మిగతా పార్టీలు కూడా ముస్లింలకు వాక్స్ బోర్డు సవరణ బిల్లు పై వ్యతిరేకంగా తమకు మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎవరైతే తమకు మద్దతుగా నిలుస్తారో ఆ యొక్క పార్టీలకు తాము మద్దతుగా నిలుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.
కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు, రమేష్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, బాల్ చంద్రయ్య, సాక వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్, సత్య రెడ్డి, అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి, గట్టు యాదవ్, బాలు, మహిళా సమాఖ్య అధికారులు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న నీరు... నిర్లక్ష్యంలో అధికారులు....

**బేతంచెర్ల, ఉదయం న్యూస్**



బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి పక్కన రెండు రోజులుగా పైపులు లీకై నీరు వృధాగా పోతున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.
ఓవైపు వేసవి మరోవైపు కొన్ని ఏరియాలలో నీటి ఎద్దడి నెలకొనడంతో ఇక్కడ నీరు వృధాగా పోతున్నడంతో ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటువైపు వచ్చి అధికారులు తొంగి చూడాలని లేనిపక్షంలో నీరంతా కూడా రోడ్డు పాలు అవుతుందని ప్రజలు చూపర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## నగర పంచాయతీ చైర్మన్ చొరవతో సంజీవ నగర్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం

**బేతంచెర్ల, ఉదయం న్యూస్** :పట్టణంలోని సంజీవ నగర్ కాలనీలో వేసవి కాలం ప్రారంభం నుంచి సుమారు 150 కుటుంబాలకు అరకొరగా తాగునీరు వస్తున్నడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను కాలనీవాసులు నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సొంత నిధులు వెచ్చించి గతంలో ఉన్న బోరుబావి నుంచి పైపులైను ఏర్పాటు చేయడంతో తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఈ సందర్భంగా కాలనీవాసులు నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున,వైఎస్ఆర్సిపి నాయకులు పిక్కిలి మనోహర్ నాయుడు, టైలర్ ఆనంద్, నాగరాజు, రంగనాయకులు, తిరుమలేష్, అజంతుల్లా, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఈపీఎఫ్ఓ మరో అవకాశం..




ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ ఉద్యోగులకు మరో అవకాశం కల్పించింది. ఈఎల్ఐ పథకం ద్వారా నెల జీతం ఉచితంగా అందుకునేందుకు సంబంధించిన యూఏఎన్ యాక్టివేషన్ గడువును మరో సారి పొడిగించింది. వెంటనే మీ యూఏఎన్ యాక్టివేట్ చేసుకోండి. కొత్త గడువు తేదీ ఇదే.

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) ఉద్యోగులకు శుభవార్త అందించింది. మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహకాలు అర్హులైన ఉద్యోగులు అందుకునేందుకు మరో అవకాశం కల్పించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ అకౌంట్‌తో ఆధార్ నంబర్ లింక్ కోసం మరోసారి గడువు పొడిగించింది. కొత్తగా ఉద్యోగంలో చేరే వారికి ప్రోత్సాహాలు కల్పించేందుకు కేంద్రం ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (%జుూ×%) తీసుకొచ్చింది. దీని ద్వారా కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం ప్రోత్సాహకంగా ఇస్తారు. అయితే అర్హులైన ఉద్యోగులు తమ యూఏఎన్ యాక్టివేషన్‌లో ఉంచుకోవాని ఈపీఎఫ్ఓ కోరింది. ఈ క్రమంలో యూఏఎన్ యాక్టివేషన్ గడువు ఫిబ్రవరి 15వ తేదీతో ముగియగా ఇప్పుడు మరోసారి పొడిగించింది. యూఏఎన్ యాక్టివేషన్ గడువును మార్చి 15, 2025 వరకు పొడిగిస్తున్నట్లు తాజాగా ప్రకటించింది.

యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ ఖాతాతో ఆధార్ లింక్ చేసుకునేందుకు ఇప్పుడు మార్చి 15 వరకు అవకాశం లభించినట్లయింది. ఆ లోపు యూఏఎన్ యాక్టివేట్ చేసుకున్నట్లయితే ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా నెల జీతం ప్రోత్సాహకంగా ఇస్తారు. ఈ మేరకు మరోసారి గడువు పెంచుతున్నట్లు కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ తాజాగా ఫిబ్రవరి 21, 2025 రోజునే ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఈ క్రమంలో కంపెనీల యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అర్హులైన ఉద్యోగులకు ఈఎల్ఐ ప్రోత్సాహకాలు అందేలా యూఏఎన్ యాక్టివేషన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలంది.

ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాన్ని వార్షిక బడ్జెట్ 2024లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ఈఎల్ఐ పథకంలో రెండు కేటగిరీలు ఉంటాయి. కేటగిరీ- ఏ ద్వారా కొత్తగా ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు ఒక నెల జీతం ప్రోత్సాహకంగా అందిస్తారు. కేటగిరీ- బీలో తయారీ రంగంలోని కంపెనీలు కొత్త ఉద్యోగాలు కల్పించినట్లయితే అలాంటి కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పిస్తారు. కేటగిరీ- సీ ద్వారా అదనపు ఉద్యోగాలు కల్పించే సంస్థలకు సైతం ప్రోత్సాహకాలు ఇస్తారు.



# అద్భుతం చేసిన స్టాక్..
# రూ.15 నుంచి రూ.11800 ధర..

మల్టీబ్యాగర్ పెన్నీ స్టాక్ అద్భుతం చేసింది. కేవలం 5 సంవత్సరాల్లోనే రూ.15 నుంచి రూ.11800 స్థాయికి ఎగబాకింది. దీంతో రూ.15 వేల పెట్టుబడిని ఏకంగా రూ.1.18 కోట్లుగా మార్చింది. అదే హిటాచీ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కంపెనీ స్టాక్. మరి ఈ మల్టీబ్యాగర్ స్టాక్ గురించిన పూర్తి వివరాలు తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లో హైరిటర్న్స్ అందుకోవాలంటే ఓపిక అనేది చాలా కీలకంగా మారుతుంది. ముఖ్యంగా పెన్నీ స్టాక్స్ విషయంలో ఓపిక చాలా ఉండాలి. దీర్ఘకాలంలో ఇన్వెస్టర్ల సంపదను పలు రెట్లు పెంచిన చాలా మల్టీబ్యాగర్ పెన్నీ స్టాక్స్ ఉన్నాయి. అందులో ఒకటే హిటాచి ఎనర్జీ ఇండియా లిమిటెడ్ స్టాక్. ఓవైపు స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోతున్నా హిటాచి ఎనర్జీ ఇండియా షేరు మాత్రం రాణిస్తోంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ లో ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ.11,800 పైన ట్రేడింగ్ అవుతోంది. గడిచిన 5 సంవత్సరాల కాలంలో ఏకంగా 78,566 శాతం మేర పెరిగింది. రూ.15 వద్ద ఉన్న ఈ స్టాక్ ఇప్పుడు 787 రెట్లు పెరిగి రూ.11,800 స్థాయికి చేరుకుంది. ఇన్వెస్టర్ల సంపదను 787 రెట్లు పెంచింది. అంటే 5 సంవత్సరాల క్రితం ఇందులో రూ.15 వేలు ఇన్వెస్ట్ చేసి షేర్లు కొనుగోలు చేసి ఉంటే ఇప్పుడు ఆ విలువ ఏకంగా 1.18 కోట్లుగా ఉండేది. ఈ మల్టీబ్యాగర్ పెన్నీ స్టాక్ అద్భుతాలు సృష్టిస్తూ తన ఇన్వెస్టర్లను తక్కువ కాలంలోనే కోటీశ్వరులను చేసింది. హిటాచి ఎనర్జీ ఇండియా షేరు ధర ఫిబ్రవరి 24వ తేదీన ఈ వార్త రాసే సమయానికి 2.34 శాతం లాభంతో రూ.11,837 పైన ట్రేడింగ్ అవుతోంది. ఈ రోజు స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోయినా.. ఈ స్టాక్ మాత్రం మదుపరులు దృష్టిని ఆకర్షిస్తోంది. లాభాల్లో కొనసాగుతోంది. అలాగే ఈ స్టాక్ గత ఆరు నెలల కాలంలో చూస్తే 1.22 శాతం పడిపోయింది. అలాగే ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 25 శాతం నష్టంతో రూ.15,428 నుంచి రూ.11,837కు పడిపోయింది. అయితే గత ఏడాది అక్టోబర్ 2024లో ఈ స్టాక్ ఆల్ టైమ్ హై స్థాయి రూ.16,534ను తాకింది. హిటాచి ఎనర్జీ ఇండియా ఈ ఆర్థిక సంవత్సరం 2024-25లో డిసెంబర్ 31తో ముగిసిన మూడో త్రైమాసికంలో భారీ లాభాలు అందుకుంది. 498 శాతం మేర పెరిగిన నికర లాభం రూ.137 కోట్లుగా నమోదు చేసింది. అలాగే ఆపరేటింగ్ 108 శాతం పెరిగి రూ.168.9 కోట్లుగా నమోదు చేసింది. అయితే ఈ కథనం కేవలం సమాచారం కోసమే. ఎలాంటి పెట్టుబడులు పెట్టాలని ప్రోత్సహించడం లేదు. స్టాక్ మార్కెట్లు ఎప్పుడూ తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొంటాయి. గతంలోని ఫలితాలను బట్టి ఇన్వెస్ట్ చేయడం సరికాదు. స్టాక్ గురించి పూర్తి వివరాలు తెలుసుకుని, నిపుణుల సూచనలతో ఇన్వెస్ట్ చేయడం ద్వారా లాభాలు పొందే అవకాశం ఉంటుంది.




క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్న సమయం లో ఇప్పటికే శాలరీ అకౌంట్, క్రెడిట్ కార్డు ఉన్న బ్యాంకును సంప్ర దించడం మంచిది. మీ అకౌంట్ ఉన్న బ్యాంకులో మంచి సంబంధాలు, మెరు గైన ఆర్థిక లావాదేవీలు ఉన్నట్లయితే వ్యక్తిగతరుణం పొందడం సులభమవు తుంది. బ్యాంక్ ఖాతాదారులకు లోన్ ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొస్తాయి.

# తులం ఎంతంటే?



బంగారం కొనేందుకు ఇదే మంచి అవకాశం. వరుసగా రెండు రోజులు దిగివచ్చిన బంగారం ధరలు ఇవాళ అదే రేటు వద్ద స్థిరంగా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా దిగివస్తున్న క్రమంలో దేశీయంగా ఆ ప్రభావం కనిపిస్తోంది. ఈ క్రమంలో 24వ తేదీన హైదరాబాద్ మార్కెట్లో తులం బంగారం, కిలో వెండి రేటు ఎంతెంత ఉన్నాయో తెలుసుకుందాం. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో బంగారం అనేది కచ్చితంగా ఉంటుంది. భారతీయ ప్రజల జీవన విధానంలో బంగారం ఒక భాగమైపోయింది. ఏ పండగొచ్చినా, ఇంట్లో ఏ శుభకార్యమైనా, పెళ్లిళ్లు అయినా బంగారం ఉండాల్సిందే. పేదల నుంచి ధనికుల వరకు తమ స్తోమతకు తగినట్లుగా బంగారం కొనుగోలు చేస్తూనే ఉంటారు. అందుకే మన దేశంలో బంగారం క్రయ విక్రయాలు ఏడాది పొడవునా జరుగుతాయి. ధరలు పెరిగినా, తగ్గినా గిరాకీ ఉంటూనే ఉంటుంది. అలాంటి పసిడి ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. గత కొద్ది నెలల నుంచి బంగారం ధరలు రికార్డ్ స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పసడి ధరలు రాకెట్ వేగంతో వెళ్తున్నాయి. అయితే, గత రెండు రోజులుగా పసడి ధరలు కాస్త దిగివచ్చి ఊరట కల్పించాయి. ఇవాళ అదే రేటు వద్ద స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి 24వ తేదీన బంగారం, వెండి రేట్లు తెలుసుకుందాం. అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధరలు వరుసగా దిగివస్తున్నాయి. స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు రెండు రోజుల్లో దాదాపు 20 డాలర్లకుపైగా తగ్గింది. ప్రస్తుతం ఔన్సు గోల్డ్ రేటు 2926 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 32.41 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు.. మన దేశ కరెన్సీ రూపాయి మారకం విలువ స్థిరంగా రూ.96.675 వద్ద అమ్ముడవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా రెండు రోజుల పాటు దిగివచ్చి ఇవాళ అదే ధరల వద్ద స్థిరంగా కొనసాగుతు న్నాయి. ఇవాళ 22 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు రూ.98 వేల 450 వద్ద ట్రేడవుతోంది. ఇక 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు తులానికి రూ.97 వేల 770 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

హైదరాబాద్ మార్కెట్లో వెండి రేట్లు గత రెండు రోజుల్లో రూ.1000 మేర తగ్గిన సంగతి తెలిసింది. ఇవాళ ఏ మార్పు లేకుండా స్థిరంగా కొనసాగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1,07,000 వద్ద ట్రేడవుతోంది. పైన చెప్పిన బంగారం, వెండి ధరలు సోమవారం ఉదయం 7 గంటల సమయంలోనివి. అయితే మధ్యాహ్నానికి బంగారం, వెండి రేట్లు మారిపోతుంటాయి. అలాగే జీఎస్టీ వంటి పన్నులు కలిపితే ధరల్లో మార్పు ఉంటుంది. ప్రాంతాలను బట్టి వేరు వేరుగా రేట్లు ఉంటాయి. కొనుగోలు చేసే ముందే తెలుసుకోవడం మంచిది.



# జిందాల్ గ్రూప్ స్టాక్..
# 1 షేరు కొంటే 4 షేర్లు ఉచితం..

జిందాల్ గ్రూప్ కంపెనీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ కంపెనీకి చెందిన ఒక స్టాక్ కొన్న వారికి మరో 4 షేర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని ఫిబ్రవరి 28గా నిర్ణయించింది. అంటే ఆరోజు మార్కెట్లు ముగిసేలోపు కొన్న వారికి బోనస్ షేర్లు రానున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.

దేశంలోని అతిపెద్ద పారిశ్రామిక వ్యవస్థల్లో ఒకటైన జిందాల్ గ్రూప్ అనుబంధ సంస్థ జిందాల్ వరల్డ్ వైడ్ తమ షేర్ హోల్డర్లకు ఇటీవలే బంపర్ ఆఫర్ ప్రకటించింది. బోనస్ షేర్లు ప్రకటించింది. ఈ వారమే ఎక్స్ బోనస్ ట్రేడింగ్ జరపనుంది. . 1:4 నిష్పత్తిలో బోనస్ షేర్లు అందించేందుకు ఫిబ్రవరి 28, 2025ను రికార్డు తేదీ నిర్ణయించింది. అంటే ఆ రోజు ఎక్స్ బోనస్ ట్రేడ్ చేపడుతుంది. ఫిబ్రవరి 27వ తేదీ మార్కెట్లు ముగిసే సమయానికి ఈ కంపెనీ షేర్లు కొనుగోలు చేసిన వారికి బోనస్ షేర్లు వస్తాయి. 1 షేరు కొంటే మరో 4 షేర్లు ఉచితంగా అందిస్తారు.

రికార్డు తేదీ ఫిబ్రవరి 28 నాటికి ఈ కంపెనీ షేర్లు కలిగి ఉన్న వారికి ప్రతి 1 షేరుకు 4 షేర్లు ఉచితంగా బోనస్ రూపంలో జారీ చేస్తారు. ఈ బోనస్ షేర్లు ఫ్రీ రిజర్వుల నుంచి కేటాయిస్తోంది కంపెనీ. ఈ బోనస్ షేర్ల జారీ తర్వాత వాటాదారుల డీమ్యాట్ ఖాతాల్లో షేర్ల సంఖ్య నాలుగు రెట్లు పెరగనుంది. 1:4 నిష్పత్తిలో కాబట్టి రికార్డు తేదీ నాటికి 100 షేర్లు కొన్న వారికి 400 షేర్లు ఉచితంగా వస్తాయి. అంటే డీమ్యాట్ ఖాతాలో మొత్తం 500 షేర్లు వచ్చి చేరతాయి. అయితే బోనస్ షేర్ల తర్వాత షేరు ధర తగ్గుతుంది. రికార్డు తేదీ తర్వాత తక్కువ ధరకే ఈ కంపెనీ షేర్లు లభిస్తాయి. జిందాల్ వరల్డ్ వైడ్ షేర్లు ఫిబ్రవరి 24వ తేదీన స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ రోజున మధ్యహ్నానం 12 గంటల సమయానికి 5 శాతం లాభంతో రూ.372 పైన ట్రేడవుతోంది. గడిచిన మూడు నెలల్లో ఈ స్టాక్ ధర 15 శాతం మేర పెరిగింది. క్రితం నెల రోజుల్లో షేరు ధర 10 శాతం తగ్గింది. కానీ, గత 5 సంవత్సరాల్లో చూసుకుంటే ఈ స్టాక్ ఏకంగా 540 శాతం మేర లాభాలు ఇచ్చింది. లక్ష రూపాయలు పెట్టిన వారికి ఏకంగా రూ.6.40లక్షల వరకు అందించింది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.471.20 వద్ద ఉండగా కనిష్ఠ ధర రూ.273.45గా ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ.7470 కోట్లుగా ఉంది. జిందాల్ వరల్డ్ వైడ్ కంపెనీ అహ్మదాబాద్ కేంద్రంగా సేవలందిస్తున్న జిందాల్ గ్రూప్ ఫ్లాగ్ షిప్ కంపెనీ. ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ ఫాబ్రిక్స్ తయారు చేస్తుంది. డినిమ్ ఫ్యాబ్రిక్‌లో ఆసియాలో అతిపెద్ద కంపెనీగా కొనసాగుతోంది.

# 2వేల మంది యూఎస్ఎయిడ్ ఉద్యోగులపై వేటు




భారత ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్లు (రూ.187 కోట్లు) ఆర్థి సాయాన్ని ఇటీవల యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) రద్దు చేయడం. భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోడానికి మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రయత్నించారంటూ పరోక్షంగా ఆరోపించడం కలకలం రేగింది. కీలకమైన ఉద్యోగులు తప్పించి.. 16 వందల మందిని తొలగించి.. వేలాది మందిని సెలవుపై పంపారు.

పలు దేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు, మానవతా సాయానికి యూఎస్ ఎయిడ్ సంస్థ ద్వారా అందుతున్న నిధులను డొనాల్డ్ ట్రంప్ నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా, ఆ సంస్థలోని 2 వేల మంది ఉద్యోగులను తొలగిస్తూ ఉత్తర్వులు వెలువరించారు. మిగితావారిలో కొందర్ని మినహాయించి వేలాది ఉద్యోగులను బలవంతపు సెలవుపై పంపుతున్నట్లు యూఎస్ఎయిడ్ వెబ్‌సైట్‌లోని నోటీసు ద్వారా తెలుస్తోంది. ఉద్యోగుల తొలగింపు విషయంలో ఫెడరల్ జడ్జి అనుమతుల తర్వాతే ట్రంప్ యంత్రాంగం ముందుకెళ్లింది.

ప్రభుత్వ చర్యలను నిలిపివేస్తూ ఉత్తర్వులను జారీ చేయాలని కోరిన ఉద్యోగుల విజ్ఞప్తిని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోలస్ తిరస్కరించారు. అనవసరపు వ్యయాలను తగ్గించి, ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతను పెంచేలా ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ ఇప్పటికే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూఎస్ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేసింది. తాజాగా తీసుకొన్న ఈ నిర్ణయం మిగతా ఉద్యోగుల్లో భయాందోళనకు గురిచేస్తోంది. యూఎస్ఎయిడ్‌పై ఇప్పటికే ఉగ్రవాదుల సంస్థగా ట్రంప్, మస్క్ ఆరోపణలు చేస్తూ.. అందుకే నిధులను ఆపేస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా దాదాపు 600 మంది సిబ్బందిని కార్యాలయ భవనంలోకి వెళ్లనీయకుండా నిలిపివేశారు. అయితే, ఈ ఆదేశాలపై ఫెడరల్ జడ్జి అమీర్ అలీ గతవారం తాత్కాలికంగా స్టే విధించారు. యూఎస్ఎయిడ్ ద్వారా సాయం అందించడానికి అమెరికా కాంగ్రెస్ సభ్యులు ఆమోదం తెలిపినప్పుడు ప్రభుత్వం దాన్ని ఎలా నిలిపేయగలదని న్యాయమూర్తి ప్రశ్నించారు. కానీ, ట్రంప్ మాత్రం తన చర్యలను సమర్థించుకోవడం గమనార్హం. భారత్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి యూఎస్ఎయిడ్ ద్వారా బైడెన్ ప్రభుత్వం రూ.182 కోట్లు ఇచ్చిందని ట్రంప్ పదేపదే ఆరోపించారు. ఇకపై అటువంటి నిధులను రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో ఒకటైన భారత్ వద్ద బోల్డంత డబ్బుందని, ఆ దేశానికి తామెందుకు నిధులు ఇవ్వాలని ప్రశ్నించారు. దీంతో ఈ విషయంపై ఇరుదేశాల మధ్య భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే, భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు యూఎస్ఎయిడ్ గతేడాది ఎలాంటి నిధులు ఇవ్వలేదని తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ నివేదిక స్పష్టం చేసింది.

# ట్రంప్ అవమానిస్తే ప్రధాని మోదీ నవ్వారా..?



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాలో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత ప్రధాని మోదీ ఆ దేశానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు వైట్‌హౌస్‌లో భేటీ అయి.. పలు విషయాలు, ఒప్పందాలపై చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే సమావేశం తర్వాత జాయింట్ ప్రెస్‌మీట్ పెట్టారు. ఈ మీడియా సమావేశంలో ప్రధాని మోదీని డొనాల్డ్ ట్రంప్ అవమానించారని.. అయినప్పటికీ ప్రధాని మోదీ అందుకు నవ్వారని సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే అసలు ఆరోజు ఏం జరిగింది. నిజంగానే ప్రధానిని ట్రంప్ అవమానించారా. ట్రంప్ అవమానిస్తే మోదీ నవ్వారా అనే దానిపై తెలుగు పోస్ట్ ఫ్యాక్ట్‌చెక్ చేసింది.

ప్రధాని మోదీని వైట్‌హౌస్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవిమానించినట్లు వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు నిజమే కానీ.. అవి ప్రధాని మోదీని ఉద్దేశించినవి కావు. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా ప్రధాని మోదీ గురించి అన్నారని వైరల్ చేస్తున్నారు.

ఈనెల 12వ తేదీన ప్రధాని మోదీ ఫ్రాన్స్ నుంచి అమెరికా చేరుకున్నారు. ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత తొలిసారి వీరిద్దరి మధ్య మొట్టమొదటి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోదీ.. భారత్-అమెరికా మధ్య వ్యూహాత్మక అంశాలపై చర్చించారు. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి డొనాల్డ్ ట్రంప్.. మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమెరికన్ జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఇద్దరు నేతలు సమాధానాలు చెప్పారు. ఇరు దేశాల మధ్య పన్నులు, 26/11 ముంబై దాడుల సూత్రధారి తహవూర్ రాణా అప్పగింత, అక్రమ వలసదారులు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి ఇద్దరు నేతలు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య రక్షణ సహకారంలో భాగంగా ఎఫ్-35 ఫైటర్ జెట్ల సరఫరా గురించి కూడా స్పందించారు. రెండు రోజుల అమెరికా పర్యటన సందర్భంగా పలువురు ఇతర నేతలతో కూడా మోదీ భేటీ అయ్యారు. ఇక ట్రంప్, మోదీ కలిసి పాల్గొన్న జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన ఒక వీడియో క్లిప్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "అంతా చూస్తుండగానే బహిరంగంగా ప్రధాని మోదీని ట్రంప్ అవమానిస్తుండగా.. మోదీ మాత్రం నవ్వుతున్నారని.. అందుకే చదువు అనేది చాలా ముఖ్యం" అంటూ ఆ వీడియో క్యాప్షన్ ఉంచారు. "మీరు వేసిన ప్రశ్నకు నేను సమాధానం ఇస్తాను. తీవ్ర అసమర్థత విషయంలో నేను మీతో ఏకీభవిస్తున్నాను" అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఉన్న ఆ ఇద్దరు నాయకులతో పాటు అంతా నవ్వారు. అయితే ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రధాని మోదీ గురించేనని.. ఆయన ఉండగానే అవమానిస్తున్నారని ఆ వీడియో వైరల్ అవుతోంది. అంతేకాకుండా అది అర్థం కాక.. ఆ జోక్‌కి మోదీ నవ్వుతున్నారని పేర్కొంటున్నారు.

అయితే దీనికి సంబంధించిన పూర్తి వీడియో చూస్తే అసలు విషయం తెలుస్తుంది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మోదీ గురించి కాదని అర్థం అవుతుంది. ఆ వ్యాఖ్యలు అమెరికాలో గతంలో అధికారంలో ఉన్న జో బైడెన్ సర్కార్‌ను ఉద్దేశించి ట్రంప్ చేశారు. మోదీ-ట్రంప్ జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ వీడియోల కోసం సెర్చ్ చేయగా.. హిందూస్తాన్ టైమ్స్ పబ్లిష్ చేసిన ఒక వీడియో కనిపించింది. "ప్రధాని మోదీతో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బైడెన్‌ను ట్రంప్ ఎగతాళి చేశారు" అనే హెడ్డింగ్‌తో ఉన్న వీడియో కనిపించింది.

ఆ వీడియోలో.. ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత భారత్-అమెరికాల మధ్య ఉన్న సంబంధాల గురించి మోదీని ఓ జర్నలిస్ట్ ప్రశ్న అడిగాడు. ఈ ప్రశ్న మోదీ పూర్తిగా సమాధానం ఇచ్చేలోపే మధ్యలో కలగజేసుకున్న ట్రంప్ "అది మీ ప్రశ్న.. కానీ నేను దానికి సమాధానం ఇస్తాను. మీ అసమర్థతతో నేను అంగీకరిస్తున్నాను. మేము అద్భుతమైన సంబంధాన్ని కలిగి ఉండబోతున్నాము" అని సమాధానం ఇచ్చారు. ఇక అదే విలేకరుల సమావేశానికి సంబంధించిన మరో వీడియోలో అమెరికాలో గత ప్రభుత్వ పరిపాలన గురించి అడిగిన ప్రశ్న అని.. అది ప్రధాని మోదీ గురించి కాదని స్పష్టంగా తెలుస్తోంది. ఇక అమెరికా అధికారిక వెబ్‌సైట్ whitehouse.gov కూడా విలేకరుల సమావేశానికి సంబంధించిన ట్రాన్స్‌స్క్రిప్ట్‌ను పంచుకుంది. ట్రంప్ మాట్లాడింది ప్రధాని మోదీ గురించి కాకుండా గత ప్రభుత్వ పరిపాలన గురించి మాట్లాడుతున్నారని స్పష్టంగా చూపించే స్క్రీన్ షాట్ కనిపించింది.

# పురుష పోలీసులకు మేకప్ శిక్షణ..

## మార్షల్స్‌లో అవసరం కానీ ఇందులో ఎందుకబ్బా?



సాదారణంగా ఎక్కడైనా సరే పోలీసులకు మార్షల్ ఆర్ట్స్, గన్ ఫైరింగ్, రన్నింగ్, నేరస్థులను పట్టుకోవడానికి అవసరమైన అన్ని వాటిల్లో శిక్షను ఇస్తుంటారు. కానీ మనం ఇప్పుడు చూడబోయే పోలీసులు మాత్రం మేకప్‌లో శిక్షణ తీసుకుంటున్నారు. అలా అని వారు ఇతరులకు వేసేందుకు ఈ కోర్సు నేర్చుకోవడం లేదు. వాళ్లకు వాళ్లు మేకప్ వేసుకోవడానికే ఈ శిక్షణ తీసుకుంటున్నారు. అసలు అక్కడి సర్కారు ఈ నిర్ణయం ఎందుకు తీసుకుంది, పోలీసులకు మేకప్‌తో పనేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

కానిస్టేబుళ్ల నుంచి పైఅధికారుల వరకు పోలీసు రంగంలో పని చేసే ప్రతీ ఒక్కరికి.. నిందితులను పట్టుకొని, వారికి శిక్ష పడేలా చేయడానికి కావాల్సిన ప్రతీ శిక్షణను ఇస్తుంటారు. గన్ ఫైరింగ్ దగ్గర నుంచి జాగిలాలను వాడడం, ఆధారాలు సేకరించడం, వాటిని కోర్టులో హాజరపరచడం వరకు అన్ని నేర్పుతుంటారు. కానీ మనం ఇప్పుడు చూడబోయే పోలీసులు మాత్రం మేకపోలీసులో శిక్షణ పొందుతున్నారు.

జపాన్‌లోని ఓ పోలీసు అకాడమీ తమ వద్ద శిక్షణ పొందుతున్న పురుష అధికారులకు.. ఎవరూ ఇవ్వని శిక్షణ ఇస్తోంది. ముఖ్యంగా బ్యూటీ కన్సల్టెంట్లను పిలిపించి మరీ మేకప్ కళలో శిక్షణ ఇప్పిస్తోంది. ఫుకుషిమాలోని పోలీసు అకాడమీలో 2025 జనవరి నెలలో మొత్తం 60 మంది పోలీసు అధికారులకు మేకప్ కోర్సు ప్రారంభించినట్లు.. అక్కడి స్థానిక మీడియా సంస్థలు తెలిపాయి. ఐబ్రోస్ చేసుకోవడం, పెన్సిల్ వాడడం, మాయిశ్చరైజింగ్ స్కిన్, ప్రైమర్లు పూసుకోవడం, అప్పుడప్పుడూ మాస్కులు, ఫేస్ ప్యాకులు వేసుకో వడం, హెయిర్ స్టైలింగ్ వంటి వాటన్నిటిని నేర్పిస్తున్నారు.

అయిదే ఇందుకోసం ప్రముఖ జపనీస్ కాస్మటిక్స్ బ్రాండ్ షిసోడో నుంచి ప్రొఫెషనల్ మేకప్ కన్సల్టెంట్లను పోలీసు అకాడమీకి రప్పిస్తున్నారు. వారి చేత కూడా అప్పడప్పుడూ అనేక మెళుకవలు నేర్పిస్తున్నారు. ఈ విషయం తెలుసున్న వారంతా షాక్ అవుతున్నారు. అసలు పోలీసు అధికారులకు అందులోనూ పురుష క్యాడెట్లకు మేకప్ ఎందుకని ప్రశ్నిస్తున్నారు. దీనికి స్పందించిన పోలీసు అకాడమీ.. దీని వెనుక ఓ కారణం ఉందని చెప్పింది. ముఖ్యంగా పోలీసులు అంటే సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన వారందరితోనూ కలిసి పని చేయాల్సి ఉంటుందని వివరించింది.

ఎంతో మందిని కలిసే పోలీసులు శుభ్రంగా, అందంగా ఉంటే చూసేందుకు బాగుంటుందని.. అపరిశుభ్రంగా కనిపిస్తే వారితో మాట్లాడేందుకు కూడా కొందరు ఇష్టపడరని తెలిపింది. అయితే మహిళా పోలీసులకు ఎంతో కొంత మేకప్‌పై అవగాహన ఉంటుందని.. కానీ పురుషులు పెద్దగా ఆసక్తి చూపరని వివరించారు. అందుకే తాము పురుష పోలీసులకు మేకప్ శిక్షణ ఇప్పిస్తున్నట్లు వెల్లడించారు. మరి పోలీసుల అధికారులకు మేకప్ శిక్షణ మీకెలా అనిపిస్తుందో కామెంట్ల రూపంలో వెల్లడించేయండి.







# నిమ్మరసంతో ఇవి కలిపి తింటున్నారా..




బిర్యానీలో, చికెన్ కర్రీ, మజ్జిగలో నిమ్మరసం వేసుకుని చాలామంది టేస్ట్ ఎంజాయ్ చేస్తూ ఉంటారు. అయితే కొన్ని ఆహార పదార్థాల్లో నిమ్మరసం కలిపి తీసుకోకూడని నిపుణులు అంటున్నారు.పసుపు పచ్చని రంగుతో మిలమిల మెరిసిపోయే నిమ్మను పోషకాల స్టోర్‌హౌస్ అనొచ్చు. ఈ పుల్లటి గుండ్రని పండులో ప్రోటిన్, కొవ్వు, విటమిన్ సి, కాల్షియం, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. నిమ్మకాయలో సి-విటమిన్ అధికంగా ఉంటుంది.. ఇది రోగ నిరోధకశక్తిని పెంచుతుంది. ఇందులోని సిట్రిక్ యాసిడ్ చర్మం ముడతలు పడకుండా, కిడ్నీలో రాళ్లేర్పడకుండా చేస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. క్యాన్సర్‌తో కారకాలతో పోరాడతాయి. కాల్షియం ఎముకలను దృఢంగా ఉంచుతుంది. అందుకే.. రోజూ మన ఆహారంలో నిమ్మరసం కచ్చితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, నిమ్మను కొన్ని ఆహార పదార్థాలతో కలిపి తీసుకుంటే జీర్ణ సమస్యలు ఎదురవుతాయని, ఆహారం రుచి, ఆకృతిని నాశనం చేస్తుందని అంటున్నారు. నిమ్మకాయలతో కలిపి తినకూడని ఆహార పదార్థాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

పాలు, పాల ఉత్పత్తులు.. నిమ్మరసంలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులలో నిమ్మరసం కలిపి తీసుకుంటే.. వాటికి రియాక్ట్ అయ్యి విరిగిపోవడం, వాటి ఆకృతి పాడయ్యే అవకాశం ఉంది. అంతే కాకుండా, ఈ రెండింటిని తీసుకోవడం వల్ల యాసిడ్ రియాక్షన్ కారణంగా గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది.



స్పైసీ ఫుడ్.. నిమ్మరసంలో ఎసిడిక్ గుణాలు ఉంటాయి, ఇది స్పైసీ ఫుడ్స్ వేడిని తీవ్రతరం చేస్తుంది. స్పైసీ ఫుడ్‌లో నిమ్మరసం యాడ్ చేసుకుంటే.. అవి మరింత స్పైసీగా, ఘాటుగా మారతాయి.సీ ఫుడ్స్‌లో నిమ్మరసం యాడ్ చేసుకుని చాలా మంది ఎంజాయ్ చేస్తూ ఉంటారు. అయితే సోల్, ఫ్లౌండర్ వంటి కొన్ని రకాల చేపలలో నిమ్మరసం కలిపి తీసుకోకూడదు, , ఎందుకంటే ఇది వాటి సున్నితమైన రుచులను డామినేట్ చేస్తుంది.

తియ్యటి పండ్లు..

పైనాపిల్, పుచ్చకాయ, జామపండు, మామిడి వంటి పండ్లలో నిమ్మరసం వేసుకుని తింటే.. వాటి టేస్ట్‌ను నిమ్మరసం డామినేట్ చేస్తుంది. నిమ్మరసం ఎసిడిక్‌గా ఉంటుంది, పాలకూర వంటి ఆల్కలీన్ కూరగాయలతో ఇది కలిపి తీసుకుంటేముదురు రంగులోకి మారుతాయి. వాటి శక్తివంతమైన ఆకుపచ్చ రూపాన్ని కోల్పోతాయి. దీన్ని నివారించడానికి, వడ్డించే ముందు అటువంటి కూరగాయలకు నిమ్మరసం జోడించండి.

# పనీర్ తింటే ఎముకలు స్ట్రాంగ్...

నాన్‌వెజ్ తినని వాళ్లకి పనీర్ బెస్ట్ ఆప్షన్. ఒక పనీర్‌తో పాలక్ పనీర్, కడాయ్ పనీర్, పనీర్ 65, పనీర్ బటర్ మసాలా, పనీర్ టిక్కా ఇలా అనేక వెరైటీలు ఎంజాయ్ చేయవచ్చు. పన్నీర్‌తో చేసిన వంటకాలే కాదు.. దీనిలో పోషకాలూ సూపర్‌గా ఉంటాయి. పాలను విరగొట్టి చేసే.. పనీర్‌లో కాల్షియం, విటమిన్ డి, విటమిన్ ఇ, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. పనీర్‌ను తరచుగా మన డైట్‌లో చేర్చుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఎముకలు దృఢంగా ఉంటాయ్.. పనీర్‌లో విటమిన్ డి, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతాయి. పనీర్‌ను తరచు డైట్‌లో చేర్చుకుంటే.. గుల్లబారిన ఎముకలు గట్టిపడతాయి, ఆస్టియోపోరోసిస్ ముప్పు తగ్గుతుంది. కీళ్ల నొప్పులు దరిచేరకుండా ఉంటాయ్.

మహిళలకు మేలు చేస్తుంది.. మహిళలు పనీరు తరచు తీసుకుంటే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. పనీర్ తీసుకుంటే.. రొమ్ము, కోలన్ వంటి క్యాన్సర్లు వచ్చే ముప్పు తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. పనీర్‌లో ఉండే మంచి కొవ్వు, ప్రొటీన్ల వల్ల గర్భిణులకు వేవిళ్లు, అలసట, బలహీనత వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఇందులో ఉండే క్యాల్షియం, ఫాస్ఫరస్ ఈ రెండూ కడుపులోని బిడ్డ ఎదుగుదలకు, తల్లీబిడ్డల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి. పనీర్‌లోని పోషకాలు మహిళలకు మెనోపాజ్ దశలో ఎదురయ్యే చిరాకు, ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

గుండెకు మేలు చేస్తుంది.. పనీర్‌లోని లిపిడ్లు, పొటాషియం హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. తద్వారా గుండె సమస్యలు రాకుండా రక్షిస్తుంది. పనీర్‌లోని ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఇతర ఎముక సంబంధిత సమస్యల నుంచి రక్షిస్తాయి. పనీర్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఫైబర్ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా బరువు అదుపులో ఉంటుంది. పనీర్‌లోని మోనోశ్యాచురేటెడ్, పాలీఅన్ శ్యాచురేటెడ్ కొవ్వులు.. బరువును కంట్రోల్‌లో ఉంచుతాయి.

రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.. పనీర్‌లోని పోషకాలు మనలో వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఈ సీజన్‌లో పనీర్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో వచ్చే ఇన్‌ఫెక్షన్ల నుంచి శరీరానికి రక్షణ దొరుకు తుంది.చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.. విటమిన్ ఇ, సెలీనియం, యాంటీ ఆక్సిడెం ట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది తరచు డైట్‌లో చేర్చుకుంటే ముతలు త్వరగా రావు. ఇందులో ఉండే కాపర్ వల్ల జుట్టు కూడా దృఢంగా తయారవుతుంది.

# ముందుకే కాదు, వెనక్కీ నడవండి..



మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. రోజుకు కనీసం 30 నిమిషాలైనా వ్యాయామం చేయాలని నిపుణులు చెబుతున్నారు. నడక చాలా తేలికైన, చవకైన అందరికీ అందుబాటులో ఉండే అందరూ చేయదగిన వ్యాయాయం. నడవడానికి ప్రత్యేకమైన పరికరాలేవీ అవసరం లేదు. నడక రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. గుండె సమర్థంగా పనిచేస్తుంది. గుండెపోటు రాకుండా కాపాడుతుంది. హైపర్‌టెన్షన్ కంట్రోల్ ఉంటుంది. రోజు నడిస్తే.. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. చెడ్డ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. రక్తంలో గ్లూకోజు స్థాయి తగ్గుతుంది. ముందుకు నడవడమే కాదు.. వెనక్కి నడిస్తే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

కేలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయి.. రివర్స్ వాకింగ్‌లో మామూలు నడకకంటే.. ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. దీనిలో కండరాలు ఎక్కువగా కష్టపడతాయి. అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ ప్రకారం గంటకు 3.5 మైళ్ల వేగంతో నడిస్తే.. 4.3 లు క్యాలరీలు బర్న్ అవుతాయి, అదేసమయంలో రివర్స్ వాకింగ్ వల్ల.. 6.0 లు బర్న్ అవుతాయని స్పష్టం చేసింది. కాబట్టి ప్రకారం, వేగంగా నడవడం కంటే రివర్స్ వాకింగ్ నిమిషానికి 40% ఎక్కువ కేలరీలు బర్న్ చేస్తుంది. మీ వ్యాయామాల తీవ్రతను పెంచడానికి ఇది గొప్ప మార్గం. దీనివల్ల త్వరగా బరువు తగ్గగలరు.

అర్థరైటిస్ ఉన్నవారికి మేలు చేస్తుంది.. ఈ రకమైన నడక ఆస్టియో ఆర్థరైటిస్, జువెనైల్ రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నవారికి పలు రకాల ప్రయోజనాలిస్తుంది. కండరాలను బలోపేతం చేస్తుంది. మోకాళ్లు, నడుము నొప్పి ఉన్నవారికి ఉపశమనాన్నిస్తుంది. రివర్స్ వాకింగ్ నడక వేగం, సమతుల్యత మెరుగుపరుస్తుంది. ఇతర ఫిజికల్ థెరపీ చికిత్సలతో కలిపినప్పుడు, మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్, జువెనైల్ రుమటాయిడ్ ఆర్థరైటిస్, గాయాలు ఉన్నవారిలో రివర్స్ వాకింగ్ మేలు చేస్తుంది.

కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ని మెరుగుపరుస్తుంది.. రివర్స్ వాకింగ్.. గుండె, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రివర్స్ వాకింగ్ మీ కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌కు మేలు చేస్తుంది. రివర్స్ వాకింగ్.. గుండె, ఊపిరితిత్తులకు ఆక్సిజన్‌ను మరింత సమర్థంవంతంగా అందించడానికి సహాయపడుతుంది. రివర్స్ వాకింగ్ శరీరంలో కొవ్వు, మెరుగైన కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను తోడ్పడుతుందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది.?

బుర్రకు పదును పెడుతుంది.. వెనక్కి నడిస్తే.. నడవడం వల్ల ఆలోచనా నైపుణ్యాలను పదును పెడుతుంది. అభిజ్ఞా నియంత్రణను పెంచుతుంది. ఇది కళ్లకు చాలా ఉపయోగకరంగా కూడా పని చేస్తుంది. ముఖ్యంగా మన శరీరంలోని ఇంద్రియాలను పదునుపెట్టి.. మానసిక, శారీరక సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది.

మోకాళ్ల నొప్పిని తగ్గిస్తుంది.. బయోమెకానిక్స్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం ముందుకు వాకింగ్ చేయడం కంటే వెనక్కి నడవటం వల్ల మోకాలి నొప్పిని తగ్గిస్తుందని పేర్కొంది. వెనక్కి నడవటం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మెరుగుపరుస్తుందని పేర్కొంది. బాడీని స్టిమ్యులేట్ చేస్తుందని మరో అధ్యయనం పేర్కొంది.



# పాత చీరల్ని ఇలా చేస్తే కొత్తగా మారతాయి..

కొన్నిసార్లు చీరలు ఎక్కువసార్లు కట్టడం వల్ల మనకి వాటిని వాడాలనిపించదు. అలాంటప్పుడు వాటిని ఎలా వాడుకోవచ్చో ఇప్పుడు చూద్దాం. చీరలు మనకి ఎక్కువగా ఉన్నా, కొత్త చీరలు కొన్నిప్పుడు పాతవాటిని వాడాలనిపించదు. అలాంటప్పుడు కొన్ని మెరుగులు దిద్దితే వాటిని మళ్ళీ చక్కగా కట్టుకోవచ్చు. అలాంటి మెరుగులు ఏంటి వీటిని వాడితే లుక్ ఎలా మారుతుందో తెలుసుకోండి.

చీరలకి రంగులు వేయడం కొత్త కళని తీసుకొచ్చి కొత్తవాటిలా చేస్తుంది. ముఖ్యంగా పట్టుచీరలకి ఇవి బాగా పనిచేస్తాయి. ఎక్కువగా వాడినవి ఓ రకమైన రంగులు వెలసిపోయినట్లుగా ఉంటాయి. అలాంటి వాటికి డై వేస్తే చక్కగా కొత్తగా మెరిసిపోతాయి.

డ్రెస్సెస్.. ఇవన్నీ కుదరవు అనిపిస్తే మీ చీరల్ని చక్కగా అందమైన పంజాబీ, కుర్తాలు వేసుకోవచ్చు. లేదా చక్కని లెహంగా కుట్టించుకుని మంచి క్రాప్‌టాప్‌తో స్టైల్ చేయొచ్చు. దీని వల్ల వాటిని వాడుకున్నట్లుగా కూడా ఉంటుంది.

బ్లౌజెస్.. అదే విధంగా, బ్లౌజెస్ కొత్తవి వర్క్‌వి తీసుకోండి. చీర ఓ మోస్తరుగా ఉన్న జాకెట్ స్టైలిష్, అందంగా ఉంటే ఆ చీరలు కట్టుకోవడానికి చాలా బావుంటాయి. చక్కని ఫ్యాషన్‌గా కనిపిస్తారు.

లేస్.. ఇక కొన్ని జార్జెట్ చీరలకి ఈ లేస్ మా బాగా సరిపోతాయి. చక్కని లేస్‌ని తీసుకొచ్చి బార్డర్స్‌కి వేయండి. దీంతో మీకు ఇష్టం లేని చీరైనా చక్కగా కొత్తగా మారి కొత్త లుక్‌ని ఇస్తుంది. కచ్చితంగా కట్టుకుంటారు.






# అందంగా డెకరేట్ చేసుకోండి

మన ఇంటిలో అతి ముఖ్యమైన ప్రదేశాలలో డైనింగ్ రూమ్ ఒకటి. ఇక్కడ కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ అంతా కలిసి భోజనం చేస్తూ.. ఆ రోజు వారికి జరిగిన అనుభవాలి, వారి జ్ఞాపకాలను, కథలను షేర్ చేసుకుంటూ ఉంటారు. అందుకే డైనింగ్ రూమ్ స్పెషల్‌గా, అందంగా ఉండాలి. మీరు కొత్త ఇంటిని డెకరేట్ చేసుకోవాలనుకున్నా, మీ డైనింగ్ రూమ్‌ను రెనోవేట్ చేయాలనుకుంటున్నారు.. మీరు డైనింగ్ రూమ్‌ను అందంగా అలంకరించడానికి మేము మీకు సహాయం చేస్తాం.

లైటింగ్.. లైటింగ్ అనేది ఇంటి అలంకరణలో ముఖ్యమైన అంశాలలో ఒకటి, ఇది డైనింగ్ రూమ్‌కు కూడా వర్తిస్తుంది. డైనింగ్ రూమ్‌లో లైటింగ్ బాగుంటే.. మీ కుటుంబ సభ్యులకు, అతిథులకు స్వాగతించే వాతావరణాన్ని సృష్టిస్తుంది. డైనింగ్ టేబుల్ పైన షాన్డిలియర్, లాకెట్టు లైట్ హ్యాంగ్ చేయండి. మీ డైనింగ్ రూమ్ పెద్దదిగా ఉంటే.. లేయర్డ్ లైటింగ్ యాడ్ చేయండి, మరిన్ని లైటింగ్ ఫిక్చర్‌లను జోడించడానికి ప్రయత్నించండి.?




ఫర్నిచర్.. డైనింగ్ రూమ్‌లోని ఫర్నిచర్.. డైనింగ్ రూమ్ రూపాన్ని, అనుభూతిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ఎక్కువ కాలం పాటు మన్నే.. హై క్వాలిటీ టేబుళ్లు, కుర్చీలను కొనుగోలు చేయడానికి ప్రయత్నించండి. మీ డైనింగ్ రూమ్ చిన్నగా ఉంటే, మరింత సన్నిహిత వాతావరణాన్ని సృష్టించడానికి రౌండ్ టేబుల్ ప్రిఫర్ చేయండి. ప్రత్యేకమైన, పరిశీలనాత్మక రూపాన్ని సృష్టించడానికి మీరు రకరకాలు కూర్చీలను వేయవచ్చు. మీ డైనింగ్ రూమ్ మరింత అందంగా, స్పెషల్‌గా డెకరేట్ చేయడానికి.. వాల్ డెకల్ గొప్ప మార్గం అని చెప్పొచ్చు. మీ గొడకు వాల్ గ్యాలరీ వేలడదీయండి. మీ గోడకు అద్దాలు కూడా తయారు చేయవ చ్చు, అవి గదికి కాంతిని ఇస్తాయి, స్థలాన్ని పెద్దవిగా చేస్తాయి.


టేబుల్ డెకర్.. డైనింగ్ టేబుల్ అనేది మీ డైనింగ్ రూమ్‌లో అలంకార అంశాలను చేర్చడానికి ఒక అద్భుతమైన ప్రదేశం. ఫ్లవర్ వాజ్, ఫ్రూట్ బౌల్ వంటి వాటిని టేబుల్‌పై ఉంచండి. మీరు మీ డైనింగ్ స్పేస్ కలర్ థీమ్‌కు సరిపోయేలా.. ప్లేస్‌మ్యాట్‌లు, న్యాప్‌కిన్‌లు, ఇతర ఉపకరణాలు యాడ్ చేయండి.



# ఈజీగా బరువు తగ్గుతారట..

ఎక్సర్‌సైజ్ చేసే ముందు కొద్దిగా ఏమైనా తిని చేయడం చాలా మంచిది. అయితే, ఎలాంటి ఫుడ్స్ తినాలో తెలుసుకోవాలి. చాలా మంది రెగ్యులర్‌గా వర్కౌట్ చేస్తారు. దీని వల్ల ఫిట్‌గా ఉంటారు. హెల్త్ ప్రాబ్లమ్స్ కూడా దూరమవుతాయి. అయితే, ఎక్సర్‌సైజ్ చేసే ముందు ఎలాంటి ఫుడ్స్ తినాలి. ఏ ఫుడ్స్ తినడం వల్ల లాభాలు ఉన్నాయో పూర్తి వివరాలు తెలుసుకోవాలి. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే బరువు తగ్గడమే కాకుండా ఏకాగ్రత పెరుగుతుంది. అదే విధంగా కండరాలకి చాలా మంచిది.

అవోకాడో, ఎగ్.. అవోకాడో, ఎగ్స్ కూడా ప్రోటీన్, హెల్దీ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి రుచిగా ఉండడమే కాకుండా శక్తిని కూడా అందిస్తాయి. మీకు చాలా సేపటి వరకూ కడుపు నిండుగా ఉంటాయి. ఏంచక్కా వీటిని హ్యాపీగా తినొచ్చు.



స్మూతీస్.. స్మూతీస్ కూడా శక్తిని అందిస్తాయి. పండ్లు, కూరగాయలతో తయారైన స్మూతీస్‌లో కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. ఇవి శక్తిని అందిస్తాయి. అయితే, ప్రోటీన్ పౌడర్ కండరాలని బాగు చేస్తాయి. కండరాలు మెరుగ్గా మారతాయి. కాబట్టి, స్మూతీస్‌లో ప్రోటీన్ పౌడర్ కలపండి. దీని వల్ల చాలా లాభాలు ఉన్నాయి.



డ్రై ఫ్రూట్స్.. నట్స్, డ్రై ఫ్రూట్స్‌ని కూడా కలిపి తినొచ్చు. వీటిలో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, హెల్దీ ఫ్యాట్స్ బ్యాలెన్స్‌డ్‌గా ఉంటాయి. వీటి వల్ల అప్పటికప్పుడు శక్తి లభిస్తుంది. ఆరోగ్యానికి చాలా మంచిది. హ్యాపీగా వీటిని తినొచ్చు. అయితే, వీటిని నానబెట్టి తినాలి. ఆ నానబెట్టిన నీటిని కూడా పారబోయకుండా తాగడం అలవాటు చేసుకోండి.



ఓట్స్.. ఓట్స్.. కూడా కార్బోహైడ్రేట్స్, ఫైబర్‌కి మూలం. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణ క్రియ సరిగ్గా ఉంటుంది. దీంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ఓట్స్‌ని ఏవైనా పండ్లతో కలిపి తినడం మంచిది. అయితే, ఇందులో మసాలా ఓట్స్ దొరుకుతాయి. వాటిని తినకపోవడమే మంచిది. అంతలా కావాలనుకుంటే ప్లెయిన్ ఓట్స్‌తో మీరే ఉప్మాలా చేసుకుని తీసుకోవచ్చు.

ఆపిల్స్.. ఆపిల్స్ తీసుకోవడం చాలా మంచిది. వీటిని తినడం వల్ల హెల్దీ కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్ అందుతుంది. అదే విధంగా బాడీకి త్వరగా ఎనర్జీ అందుతుంది. కాబట్టి హ్యాపీగా వీటిని తిని ఏంచక్కా వర్కౌట్ చేయొచ్చు. దీని వల్ల కడుపులో హెవీగా కూడా ఉండదు. ఈజీగా వర్కౌటట్ చేయొచ్చు.

ఎగ్స్.. గుడ్లలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల బాడీకి శక్తి అందుతుంది. ప్రోటీన్ ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్లపై కొద్దిగా కారం, ఉప్పు చల్లి తినండి.

ఈ ఫుడ్స్ అన్నీ కూడా వర్కౌట్ చేయడానికి సరిపడా శక్తిని అందించి కండరాలను హెల్దీగా చేయడంలో సాయపడే కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, హెల్దీ ఫ్యాట్స్‌ని అందిస్తాయి.




# కథ వినగానే 'నేను రెడీ'

తల్లీ తరయులుగా విజయశాంతి, కళ్యాణ్ రామ్ విజయశాంతి, నందమూరి కల్యాణ్‌రామ్ తల్లీ కుమారులుగా నటించిన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఇది రానుంది. ఏప్రిల్ 18న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. విజయశాంతితో ఫైట్స్ చేయించడానికి ఎలా ఒప్పించారని అడగ్గా..

కథ వినగానే 'నేను రెడీ' అని చెప్పారు. తన పాత్రలో కొన్ని మార్పులు చెప్పారు. ఒక సన్నివేశంలో ఆమె బురదలో 2 గంటలు ఉండాలి. ఆ సీన్ తర్వాత ఆమెకు జ్వరం వచ్చింది. అయినా తర్వాత సన్నివేశంలో అలానే నటించారు. అమ్మ కోసం మనం ఎన్ని త్యాగాలు చేయొచ్చు అనేది చూపించాం. క్లైమాక్స్‌లో కన్నీళ్లు ఆగవు అంటే కథ విషాదాంతం అవుతుందని కాదు.. ఎమోషన్స్ అలా ఉంటాయి. మొదట మాస్ సినిమా చేయాలని అనుకున్నా. హీరో పాత్ర రాసుకున్న తర్వాత తల్లి పాత్ర రాశా. అమ్మ పుట్టినరోజు ఎంత ముఖ్యం అనే పాయింట్ తీసుకొని కథ రాసుకున్నాం. ఆ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఉండాలని విజయశాంతిని తీసుకున్నాం. ఆవిడ కూడా సలహాలు ఇచ్చారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్, విజయశాంతి ఇద్దరూ సినిమాపై ప్రశంసలు కురిపించారు. వాళ్లు సినిమాను చూశారు. కనెక్ట్ అయ్యారు. ఈ సినిమాలో భావోద్వేగాలు హైలైట్. ఇది కామెడీ, యాక్షన్ సినిమా అని నేను చెప్పను. ఎమోషనల్ మూవీ.

పాటలు కూడా ఎక్కువ ఉండవు. నిర్మాతలు కూడా చాలా సపోర్ట్ చేశారు. ఎక్కడా రాజీపడలేదు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి'లో ఆడియన్స్‌కు ఏం చూపించనున్నారు? తల్లీ కుమారులు ఎలా ఉండాలో చూపించాం. కొంత వయసు వచ్చాక అమ్మ తనకు సంబంధించిన విషయాలు మర్చిపోతుంది. ఆ విషయాలు మనం గుర్తుపెట్టుకోవడం ఎంత ముఖ్యమో చూపించాం. మన చిన్నప్పుడు అమ్మ మన పుట్టినరోజు సెలబ్రేట్ చేయించడం సెలబ్రేషన్.. మనం పెద్ద అయ్యాక అమ్మ పుట్టినరోజును సెలబ్రేట్ చేయడం ఎమోషన్. ఇందులో

# ఆలోచించి సినిమా చేస్తా

నెటిజన్ కామెంట్స్‌కు నిధి ఘాటు రిప్లైసోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద అప్పుడప్పుడూ నెటిజన్లు ఇబ్బంది పెట్టే కామెంట్లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. కొన్ని సార్లు సెలబ్రిటీలు వాటిని సీరియస్ గా తీసుకుని స్పందిస్తూ ఉంటారు. ఇప్పుడు నిధి అగర్వాల్ కూడా ఇలాగే సీరియస్ గా స్పందించింది. తాజాగా ఓ పేజీలో నిధి గురించి పోస్టు చేశారు. దానిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. నిధి అగర్వాల్ ను శ్రీలీలతో పోలుస్తూ కామెంట్ చేశాడు. శ్రీలీల ఇప్పటికే చాలా సినిమాలు



చేస్తోందని.. నిధి మాత్రం ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఏం చేసింది అంటూ ప్రశ్నించాడు. ఈ కామెంట్ కు స్వయంగా నిధి అగర్వాల్ సీరియస్ గా స్పందిస్తూ అతనికి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చి పడేసింది.

ఆమె స్పందిస్తూ.. 'ఇస్మార్ట్ శంకర్ తర్వాత హీరో సినిమా చేశాను. తమిళంలో మూడు సినిమాలు చేశాను. హరిహర వీరమల్లు సినిమాకు సైన్ చేశాను. ఆతృతతో సినిమాలు చేయాలని లేదు. ఆలోచించి మంచి సినిమాలు చేయాలని చూస్తున్నాను. నా గురించి నువ్వు అంత -టె-న్షన్ పడకు. నీ పని చూసుకో బ్రదర్' అంటూ కౌంటర్ ఇచ్చింది

నిధి అగర్వాల్. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిధి అగర్వాల్ నుంచి త్వరలోనే హరిహర వీరమల్లు సినిమా రాబోతోంది. దానిపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇది పాన్ ఇండియా సినిమాగా వస్తోంది. ఇది హిట్ అయితే నిధికి మళ్లీ




# కృత్రిమ మేథతో చక్రి స్వర రూపకల్పన

మాస జాతరలో స్పెషల్ అట్రాక్షన్

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీత్రో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ 'చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే' పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కుంటోంది. దర్శకుడు భాను భోగవరపు రవితేజ అభిమానులతో పాటు-, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు విధు అయ్యన్న తన ప్రభావవంతమైన విజువల్స్ తో పాటకి తగ్గట్టుగా మాస్ వైబ్‌ను అద్భుతంగా చూపించారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా



# ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు: తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉంది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్టు- సమాచారం. విజయ్ వర్మతో డేటింగ్ వరకు ఓకే, పెళ్ళికి సిద్ధంగా లేనని చెప్పడంతో అతనితో తమన్నా బ్రేకప్ ంచాయి. అయితే ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది.

ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక తమన్నా కొంతకాలంగా బాలీవుడ్ నటు-డు విజయ్ వర్మతో ప్రేమలో మునిగి తేలింది.. వీరిద్దరికీ బ్రేకప్ అయ్యిందంటూ వార్తలు హల్చల్ చేశాయి. దీనిపై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. ఇటీవల వేర్వేరుగా ఈ ఇద్దరు ఫంక్షన్స్ కి , పార్టీలకి హాజరవుతున్నారు. దీంతో వారిద్దరు విడిపోయారని భావిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైతం ఇద్దరికీ బ్రేకప్ అయ్యిందనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఆఫర్లు లేకపోవడంతోనే చిన్న సినిమాల్లో నటిస్తున్నారా? అనే ప్రశ్నకు తమన్నా బదులిస్తూ.. తన దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదని.. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని.. లేకుంటే చిన్న సినిమా అవుతుందని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకూ సినిమాల్లో అమ్మాయిల్ని డాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా డిఫరెంట్ రోల్స్‌లో చూశాం. కానీ శివశక్తి రోల్‌ను ఎవరూ స్క్రీన్‌పై చూపించలేదు. ఇది ఓ పెద్ద బాధ్యత. శివశక్తులు ఎలా ఉంటారో ప్రజలకు తెలియాలి. ఈ సినిమా చూస్తే అసలు ఎందుకు తీశామో వారికి అర్థమవుతుందని చెప్పారు.



# హిట్ యూనివర్స్‌లో హిట్ ద థర్డ్ కేస్

హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈసినిమా సిద్ధమవుతోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వరుస హత్యలు.. అర్జున్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా సాగనుందనేది ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది. అర్జున్ సర్కార్‌గా నాని సంభాషణలు, నటన విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. 'హిట్ 1, 2'తో పోలిస్తే ఇది చాలా వైల్డ్‌గా ఉన్నట్లు అర్థమవుతోంది. వేసవి కానుకగా మే 1న ఇది విడుదల కానుంది. ఇక ట్రైలర్ విడుదల కార్యక్రమం వైజాగ్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాని పాల్గొని అభిమానులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య కథే ఓదెల-2

తమన్నా ప్రధాన పాత్రలో అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. విజయవంతమైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు సీక్వెల్‌గా రానున్న చిత్రమే 'ఓదెల 2' ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సంపత్ నంది కథను అందించారు.




తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య జరిగిన కథే ఈ సినిమా అని అన్నారు. మా నాయనమ్మ శివశక్తి. 98 ఏళ్లు జీవించారు. ఆవిడని దగ్గర నుంచి చూశాను. శివశక్తుల గురించి బాగా తెలుసుకొని ఈ కథను రాశాను. కాస్ట్యూమ్స్ కోసం చాలా పరిశోధించాం. తమన్నా ఈ సినిమాలో మేకప్ లేకుండా నటించారు. గ్రాఫిక్స్ హైలైట్ కానుంది. 'ఓదెల రైల్వేస్టేషన్' సమయంలో నేను దర్శకుడిగా బిజీగా ఉన్నాను. అందుకే ఆ సినిమాకు దర్శకత్వం వహించలేకపోయాను. అశోక్ నాకు స్నేహితుడే. ఇలాంటి కథ రాస్తానని నేను కూడా అనుకోలేదు. ఒకేసారి మూడు భాషల్లో విడుదల చేయాలని అనుకున్నాం. తెలుగులో సెన్సార్ అయిపోయింది. మిగతా భాషల్లో సెన్సార్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. దీన్ని రూపొందించడంలో నిర్మాత ఎక్కడా రాజీ పడలేదు. కాశీలో సినిమాను ప్రకటిద్దాం అని అడగ్గానే ఓకే అన్నారు. కుంభమేళాలో టీ-జర్ లాంఛ్ చేద్దామంటే అంగీకరించారు. అన్నిటికీ చాలా సహకరించారు. సంకల్ప బలంతో మంచి సినిమాను తెరకెక్కించాము కాబట్టే లెక్కలు (బిజినెస్) అన్నీ కూడా సినిమాకు ముందే సెట్ అయ్యాయి. సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు తమన్నా (ఙశపశశశర) ఎన్నో నియమాలు పాటించారు. చెప్పులు వేసుకోలేదు. మాంసాహారం తీసుకోలేదు. ఎండలో చెప్పులు లేకుండా నటించారు. సాయంత్రానికి కాళ్లు బొబ్బలు ఎక్కాయి. టీ-మ్‌లోని వారంతా కష్టపడ్డారు. అందరికంటే తమన్నా ఎక్కువ శ్రమించారు' అని చెప్పారు. ఇలాంటి సినిమాను రూపొందించాలంటే సవాళ్లు ఎదురవుతాయేమో అనుకున్నాను. షూటింగ్ మొత్తం ప్రశాంతంగా పూర్తయింది. కుంభమేళాలో ఈవెంట్ జరగడం కూడా దేవుడి దయగానే భావిస్తున్నాం. భవిష్యత్తులో శివుడిపై మరో సినిమా చేస్తాను.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,